# తెహల్కా

జాతీయ తెలుగు దినపత్రిక

ప్రతి వార్త సంచలనం

హైదరాబాద్, విజయవాడ | సంపుటి : 01 | సంచిక : 103 | బుధవారం ,20 మే, 2026 | పేజీలు : 8 | వెల : 2/-


## తెలంగాణ ప్రజలకు రెయిన్ అలర్ట్...!

-నైరుతి రుతుపవనాలపై కీలక అప్డేట్
-ఈ జిల్లాల్లో వర్షాలు ఖారీగా ఈదురుగాలులు
-నైరుతి రుతుపవనాలకు అనుకూల పరిస్థితులు
-నేడు పలు జిల్లాల్లో తేలికపాటి వర్షాలు
-ఉత్తర తెలంగాణ జిల్లాల్లో మూడ్రోజులు వడగాలులు

వివరాలు2లో






# తెలంగాణ కేబినెట్ విస్తరణపై ఉత్కంఠ

## రెండు మంత్రి పదవుల కోసం 12 మంది పోటీ

## ఇంతకీ రేవంత్ రెడ్డి వ్యూహం ఏంటి?



**తెహల్కా, మే 19:** తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వంలో కేబినెట్ విస్తరణ ఇప్పుడు హాట్ టాపిక్ మారింది. రాష్ట్ర కేబినెట్ లో రెండు మంత్రి పదవులు ఖాళీగా ఉన్నాయనే ప్రచారంతో ఆశావాహుల సంఖ్య రోజురోజుకీ పెరుగుతోంది.ఒక కుర్చీ కోసం ఆరుగురు పోటీపడే పరిస్థితి ఏర్పడింది.దీనితో కొత్తగా కేబినెట్ లోకి వచ్చేదెవరు?పాత మంత్రుల్లో పోయేది ఎవరనే ఉత్కంఠ పెరిగిపోతుంది.

**మంత్రి పదవి రేసులో ఉన్న ముఖ్యులు:** రెడ్డి సామాజికవర్గం నుంచి పోటీ తీవ్రంగా పోటీ నెలకొంది.అందులో ప్రముఖంగా కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి పేరు ప్రచారంలో ఉంది. మునుగోడు నియోజకవర్గం నుండి గెలిచిన ఆయన బీజేపీ నుంచి కాంగ్రెస్‌లోకి వచ్చి కీలక విజయం అందించారు. "సీనియారిటీ,త్యాగం" అనే కోటాలో పదవి ఆశిస్తున్నారు.అయితే సొంత సోదరుడు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఇప్పటికే మంత్రిగా ఉండటం మైనస్ గా కనిపిస్తుంది.ఈ సామాజిక వర్గం వినిపిస్తున్న మరో నేత మల్‌రెడ్డి రంగారెడ్డి.ఇబ్రహీంపట్నం నుండి గెలుపొందిన ఆయన రంగారెడ్డి జిల్లాలో బలమైన నేత.గ్రేటర్ పరిధిలో పార్టీకి బలం.బీసీ ఓటు 2లో..



# ఈనెల 21న తెలంగాణ రాష్ట్ర మంత్రి మండలి సమావేశం

**డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ సచివాలయంలోని సమావేశ మందిరంలో కేబినెట్ భేటీ**

**తెహల్కా, మే 19:** తెలంగాణ రాష్ట్ర మంత్రి మండలి (కేబినెట్) సమావేశానికి ముహూర్తం ఖరారైంది. ఈ నెల 21వ తేదీన (గురువారం) మధ్యాహ్నం 3 గంటలకు డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ తెలంగాణ సచివాలయంలోని సమావేశ మందిరంలో కేబినెట్ భేటీ జరగనుంది. ఈ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి (సీఎస్) కె. రామకృష్ణారావు అన్ని ప్రభుత్వ శాఖల ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు ప్రిన్సిపల్ సెక్రటరీలు , కార్యదర్శులకు కీలక ఆదేశాల -2లో..

# బండి సంజయ్ రాజీనామా చేయాలనడం సరికాదు

## కాంగ్రెస్ ఎంపీ మల్లు రవి




**తెహల్కా, మే 19:** బండి సంజయ్‌ని పదవి నుంచి దించాలని సొంత పార్టీ ఎంపీలే ప్రయత్నిస్తున్నారని విమర్శ అది మంచి పద్ధతి కాదన్న మల్లు రవి కవిత జైలుకు వెళ్ళినప్పుడు కేసీఆర్, కేటీఆర్ రాజీనామా చేశారా అని నిలదీత బండి సంజయ్‌ని కేంద్రమంత్రి పదవి నుంచి దించాలని,రాజీనామా చేయించాలని సొంత పార్టీ ఎంపీలే 2లో..

# ఉద్యోగులు, పెన్షనర్లకు తెలంగాణ ప్రభుత్వం కొత్త హెల్త్ స్కీమ్

-మెరుగైన వైద్య సేవల కోసం కొత్తగా "ఎంప్లాయీ హెల్త్ కేర్ ట్రస్ట్" ఏర్పాటు
-అన్ని ప్రభుత్వ శాఖలకు అత్యవసర ఆదేశాలు జారీ
-కుటుంబ సభ్యుల వివరాలతో సహా పూర్తి డేటాను సమర్పించాలి

**తెహల్కా, మే 19:** ఉద్యోగులు, పెన్షనర్ల ఆరోగ్య భద్రత కోసం తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. వారికి మెరుగైన వైద్య సేవలు అందించేందుకు కొత్తగా "ఎంప్లాయీ హెల్త్ కేర్ ట్రస్ట్"ను ఏర్పాటు చేసింది.ఈ కొత్త హెల్త్ స్కీమ్ అమల్లో భాగంగా రాష్ట్ర ఫైనాన్స్ డిపార్ట్ మెంట్ అన్ని ప్రభుత్వ శాఖలకు అత్యవసర ఆదేశాలు జారీ చేసింది. ఈ పథకం ద్వారా ఉద్యోగులు, పెన్షనర్లు, వారి -2లో..




# అరవింద్ మాట తీరు మార్చుకో

**సీఎం రేవంత్ రెడ్డిపై ఎంపీ అరవింద్ వ్యాఖ్యలను ఖండించిన మంత్రి**

**తెహల్కా, మే 19:** నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ మాట తీరు మార్చుకోవాలని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. మంగళవారం హైదరాబాద్‌లోని గాంధీ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ...రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డిపై అరవింద్ చేసిన వ్యాఖ్యలను -2లో..

# కనీసం గోనె సంచులు కూడా సమకూర్చలేకపోతున్నారు

-మొక్కజొన్న రైతులు పడుతున్న ఇబ్బందులపై బీఆర్ఎస్ ధ్వజం
-అన్నదాతలు రోడ్లపై అల్లాడుతున్నారన్న గండ్ర
రేవంత్ నకిలీ రైతు బిడ్డ అని ఎద్దేవా




**తెహల్కా, మే 19:** తెలంగాణలో ధాన్యం, మొక్కజొన్న కొనుగోళ్లలో రైతులు ఇబ్బంది పడుతున్నారంటూ ప్రతిపక్ష బీఆర్ఎస్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తింది. ముందస్తు ప్రణాళికా లోపం వల్లే అన్నదాతలు రోడ్లపై అల్లాడుతున్నారని భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్రవెంకటరమణారెడ్డి ఆరోపించారు. కనీసం గోనె సంచులు సమకూర్చడంలో కూడా రేవంత్ రెడ్డి సర్కార్ విఫలమైందని మండిపడ్డారు. ముఖ్యమంత్రికి 75 సార్లు ఢిల్లీ వెళ్లడానికి సమయం ఉంది కానీ, రైతుల కష్టాలు -2లో..

# మౌనిక వచ్చే ఎన్నికల్లో పోటీ చేస్తుంది



వచ్చే ఎన్నికల్లో తన భార్య మౌనిక పోటీ చేస్తుందన్న మనోజ్
ప్రస్తుతం తాము రాజకీయాల్లో భాగమయ్యామని స్పష్టీకరణ
'ఐక్య' సంస్థకు రాజకీయాలకు సంబంధం లేదని వెల్లడి
సేవా కార్యక్రమాలకు సొంత నిధులు వెచ్చిస్తానని ప్రకటన
తండ్రితో గొడవలపై సరదాగా స్పందించిన మనోజ్

**తెహల్కా, మే 19:** టాలీవుడ్ నటుడు మంచు మనోజ్ తన భార్య భూమా మౌనిక రెడ్డి రాజకీయ ప్రవేశంపై కీలక ప్రకటన చేశారు. వచ్చే ఎన్నికల్లో ఆమె పోటీ చేస్తుందని వెల్లడించారు. తాము ప్రస్తుతం రాజకీయాల్లో భాగమయ్యామని తెలిపారు.రేపు (మే 20న) తన పుట్టినరోజు సందర్భంగా నేడు ఆయన మీడియాతో సమావేశమయ్యారు. ఇటీవలే తాను ప్రారంభించిన 'ఐక్య' సంస్థపై వస్తున్న సందేహాలకు ఈ సందర్భంగా ఆయన సమాధానమిచ్చారు. 'ఐక్య' అనేది -2లో..

# తెలంగాణ అధికారి 100 కోట్ల అవినీతి ఇది రికార్డు లకే రికార్డు



-కళ్ళు చెదిరే నగదు అంతకు మించిన స్థాయిలో బంగారం
-వెండి అయితే కిలోల్లో? ప్లాట్లు లెక్కకు మిక్కిలి
-ఏసీబీ అధికారులు సికింద్రాబాద్ లో మెరుపు దాడులు

**తెహల్కా, మే 19:** ఖరీదైన గడియారాలు అంతకుమించి కరెన్సీ ని లెక్కించి యంత్రాలు పనిచేయకుండా ఆగిపో యాయి. బంగారాన్ని తూకం వేస్తుంటే అధికా రుల బుర్రలు బద్దలైపోయాయి. అక్రమ ఆస్తుల వివరాలను లెక్కిస్తుంటే సిబ్బందికి ఊపిరి -2లో..

## ఈనెల 21న తెలంగాణ రాష్ట్ర మంత్రి మండలి సమావేశం

తెలంగాణ రాష్ట్ర మంత్రి మండలి (కేబినెట్) సమావేశానికి ముహూర్తం ఖరారైంది. ఈ నెల 21వ తేదీన (గురువారం) మధ్యాహ్నం 3 గంటలకు డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ తెలంగాణ సచివాలయంలోని సమావేశ మందిరంలో కేబినెట్ భేటీ జరగనుంది. ఈ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి (సీఎస్) కె. రామకృష్ణారావు అన్ని ప్రభుత్వ శాఖల ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు ప్రిన్సిపల్ సెక్రటరీలు , కార్యదర్శులకు కీలక ఆదేశాలు జారీ చేశారు. ఈ సమావేశంలో చర్చించాల్సిన ఎజెండా అంశాలను, వాటి పక్కా తెలుగు అనువాదంతో కలిపి మంగళవారం సాయంత్రం 6 గంటల లోపు తప్పనిసరిగా సాధారణ పరిపాలన (కేబినెట్) శాఖకు పంపాలని సీఎస్ స్పష్టం చేశారు.ఒకవేళ ఏ శాఖ కైనా కేబినెట్ చర్చ పరిధి లోకి వచ్చే ఎజెండా అంశాలు లేకపోయినా ఆ వివరాలతో కూడిన నిల్ నివేదికను కూడా నిర్దేశిత గడువులోగా సమర్పించాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. అంతేకాకుండా, కేబినెట్ సమావేశం జరిగే సమయంలో ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు, ప్రిన్సిపల్ సెక్రటరీలు , ప్రభుత్వ కార్యదర్శులందరూ ఏ ఒక్కరూ సెలవు పెట్టకుండా తప్పనిసరిగా హెడ్‌క్వార్టర్స్ (కార్యాలయాల) లోనే అందుబాటులో ఉండాలని సీఎస్ తన ఆదేశాల్లో పేర్కొన్నారు. రాష్ట్రంలో పలు కీలక నిర్ణయాలు, తాజా రాజకీయ, పరిపాలనాపరమైన అంశాలపై ఈ కేబినెట్ భేటీలో సుదీర్ఘంగా చర్చించే అవకాశం ఉంది.

## బండి సంజయ్ రాజీనామా చేయాలనడం సరికాదు

బండి సంజయ్‌ని కేంద్రమంత్రి పదవి నుంచి దించాలని, రాజీనామా చేయించాలని సొంత పార్టీ ఎంపీలే ప్రయత్నిస్తున్నారని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత, ఎంపీ మల్లు రవి అన్నారు. కానీ అది మంచి పద్ధతి కాదని అన్నారు. ఆయనను పదవిలో నుంచి దించేస్తే తాము వస్తామని కొందరు భావిస్తున్నారని ఆరోపించారు. ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ, కుమారుడు బండి భగీరథ్ తప్పు చేస్తే బండి సంజయ్ మంత్రి పదవికి రాజీనామా చేయాలనడం సరికాదని అన్నారు. బండి సంజయ్ తన కుమారుడిని దాచిపెట్టకుండా చట్టానికి లొంగిపోయేలా చేసి బాధ్యతాయుతంగా వ్యవహరించారని కితాబిచ్చారు. మద్యం పాలసీ కేసులో కవిత జైలుకు వెళ్ళినప్పుడు కేసీఆర్, కేటీఆర్, హరీశ్ రావు రాజీనామా చేశారా అని ప్రశ్నించారు. ఇలాంటి అంశాల్లో పార్టీలకు అతీతంగా వ్యవహరించాలని సూచించారు. పిల్లలు అన్నాక తప్పు చేస్తారని, కానీ దానిని రాజకీయం చేయడం సరికాదని అన్నారు. బండి సంజయ్ తన కుమారుడిని దాచిపెట్టకుండా సరెండర్ చేశారని గుర్తు చేశారు.

## ఉద్యోగులు, పెన్షనర్లకు తెలంగాణ ప్రభుత్వం కొత్త హెల్త్ స్కీమ్

ఉద్యోగులు, పెన్షనర్ల ఆరోగ్య భద్రత కోసం తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. వారికి మెరుగైన వైద్య సేవలు అందించేందుకు కొత్తగా "ఎంప్లాయీ హెల్త్ కేర్ ట్రస్ట్"ను ఏర్పాటు చేసింది. ఈ కొత్త హెల్త్ స్కీమ్ అమల్లో భాగంగా రాష్ట్ర ఫైనాన్స్ డిపార్ట్ మెంట్ అన్ని ప్రభుత్వ శాఖలకు అత్యవసర ఆదేశాలు జారీ చేసింది. ఈ పథకం ద్వారా ఉద్యోగులు, పెన్షనర్లు, వారి కుటుంబ సభ్యులకు వైద్య భద్రత కల్పించడమే తెలంగాణ ప్రభుత్వం లక్ష్యంగా కనిపిస్తోంది. ఉద్యోగుల ఆరోగ్య సేవలను మరింత పారదర్శకంగా, సమర్థవంతంగా నిర్వహించేందుకు ప్రత్యేక ట్రస్ట్ ఏర్పాటు చేయడం ప్రాధాన్యత సంతరించుకుంది. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఉద్యోగుల పూర్తి సమాచారాన్ని సేకరించేందుకు ప్రభుత్వం ప్రత్యేక డ్రైవ్‌ను ప్రారంభించింది. ఆర్థిక శాఖ సూచనల ప్రకారం ప్రతి ఉద్యోగి, పెన్షనర్ తమ కుటుంబ సభ్యుల వివరాలతో సహా పూర్తి డేటాను తప్పనిసరిగా సమర్పించాలి. ఈ సమాచారం భవిష్యత్తులో ఆరోగ్య సేవలు, క్యాష్‌లెస్ చికిత్స వంటి ప్రయోజనాల కోసం ఉపయోగపడుతుంది. అన్ని శాఖల అధికారులు, ఉద్యోగుల వివరాలను ఐఎఫ్ఎంఐఎస్–హెచ్ఆర్ పోర్టల్లో మే 31వ తేదీలోపు అప్‌లోడ్ చేయాలని ఆదేశాలు జారీ అయ్యాయి. నిర్ణీత గడువులోగా సమాచారం నమోదు చేయాలని లేదంటే భవిష్యత్తులో ఆరోగ్య పథకాల ప్రయోజనాలు పొందడంలో ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉందని అధికారులు తెలిపారు.

## మౌనిక వచ్చే ఎన్నికల్లో పోటీ చేస్తుంది

టాలీవుడ్ నటుడు మంచు మనోజ్ తన భార్య భూమా మౌనిక రెడ్డి రాజకీయ ప్రవేశంపై కీలక ప్రకటన చేశారు. వచ్చే ఎన్నికల్లో ఆమె పోటీ చేస్తుందని వెల్లడించారు. తాము ప్రస్తుతం రాజకీయాల్లో భాగమయ్యామని తెలిపారు. రేపు (మే 20న) తన పుట్టినరోజు సందర్భంగా నేడు ఆయన మీడియాతో సమావేశమయ్యారు. ఇటీవలే తాను ప్రారంభించిన 'ఐక్య (ూ×ఖూ... ఐష్టుఱతీఖు ూవఅఖు ఝుఎఈష్టుఃు) సంస్థపై వస్తున్న సందేహాలకు ఈ సందర్భంగా ఆయన సమాధానమిచ్చారు. 'ఐక్య' అనేది రాజకీయ సంస్థ కాదని, ప్రజల గొంతుకగా ఉండేందుకు దాన్ని ప్రారంభించానని మనోజ్ తెలిపారు. ఈ సంస్థకు, రాజకీయాలకు ఎలాంటి సంబంధం లేదని స్పష్టం చేశారు. 'ఐక్య' కార్యకలాపాల కోసం తన సొంత నిధులనే వెచ్చిస్తానని ఆయన వివరించారు. ఈ క్రమంలోనే, తన తండ్రి మోహన్ బాబుతో ఉన్న గొడవలు సద్దుమణిగాయా అని మీడియా ప్రశ్నించగా... "ఆ ప్రశ్న ఎవరిని అడగాలో మీకు తెలుసు. కానీ మైక్‌తో వెళ్లకండి, వెళ్లినా హెల్మెట్ పెట్టుకోండి" అంటూ మనోజ్ సరదాగా వ్యాఖ్యానించారు.

## కనీసం గోనె సంచులు కూడా సమకూర్చలేకపోతున్నారు

తెలంగాణలో ధాన్యం, మొక్కజొన్న కొనుగోళ్లలో రైతులు ఇబ్బంది పడుతున్నారంటూ ప్రతిపక్ష బీఆర్ఎస్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తింది. ముందస్తు ప్రణాళికా లోపం వల్లే అన్నదాతలు రోడ్లపై అల్లాడుతున్నారని భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి ఆరోపించారు. కనీసం గోనె సంచులు సమకూర్చడంలో కూడా రేవంత్ రెడ్డి సర్కార్ విఫలమైందని మండిపడ్డారు. ముఖ్యమంత్రికి 75 సార్లు ఢిల్లీ వెళ్లడానికి సమయం ఉంది కానీ, రైతుల కష్టాలు పట్టించుకోవడానికి తీరిక లేదని... రేవంత్ 'నకిలీ రైతు బిడ్డ' అని గండ్ర ఎద్దేవా చేశారు. క్వింటాకు 7 కిలోల తరుగు తీస్తూ రైతులను దోచుకుంటున్నారని, గతంలో కేసీఆర్ కరోనా సమయంలోనూ ప్రతి గింజా కొన్నారని తెలిపారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి కొనుగోళ్లు వేగవంతం చేయకపోతే బీఆర్ఎస్ తరపున పోరాటాలు ఉద్ధృతం చేస్తామని గండ్ర హెచ్చరించారు.

# తెలంగాణ కేబినెట్ విస్తరణపై ఉత్కంఠ...!

సామాజికవర్గం నుంచి పోటీ తీవ్రంగా పోటీ నెలకొంది.అందులో ప్రముఖంగా కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి పేరు ప్రచారంలో ఉంది. మునుగోడు నియోజకవర్గం నుండి గెలిచిన ఆయన బీజేపీ నుంచి కాంగ్రెస్‌లోకి వచ్చి కీలక విజయం అందించారు."సీనియారిటీ,త్యాగం" అనే కోటాలో పదవి ఆశిస్తున్నారు. అయితే సొంత సోదరుడు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఇప్పటికే మంత్రిగా ఉండటం మైనస్ గా కనిపిస్తుంది.ఈ సామాజిక వర్గం వినిపిస్తున్న మరో నేత మల్‌రెడ్డి రంగారెడ్డి.ఇబ్రహీంపట్నం నుండి గెలుపొందిన ఆయన రంగారెడ్డి జిల్లాలో బలమైన నేత.గ్రేటర్ పరిధిలో పార్టీకి బలం.బీసీ ఓటు బ్యాంక్‌తో పాటు రెడ్డి కోటా బ్యాలెన్స్ చేయాలనే డిమాండ్ ఉంది.వికారాబాద్ జిల్లా పరిగి నుండి గెలిచిన పి.రామ్మోహన్ రెడ్డి కూడా ఈ జాబితాలో పేరు తెరపైకి వస్తుంది.వికారాబాద్ జిల్లాలో కాంగ్రెస్ పార్టీని నిలబెట్టిన నేతగా, రేవంత్‌కు సన్నిహితుడుగా ఈయనకు గుర్తింపు ఉంది.ఇదిలా ఉంటే ఉమ్మడి నిజామాబాద్ జిల్లా నుంచి ప్రాతినిధ్యం లేదనే వాదన ఉండడంతో బోధన్ నుండి ఎమ్మెల్యేగా ఉన్న పి.సుదర్శన్ రెడ్డి పేరు కూడా వినవస్తుంది.సీనియర్ కాంగ్రెస్ వాదిగా,5 సార్లు ఎమ్మెల్యేగా అనుభవం ఉండడం ఈయనకు ప్లస్ గా ఉంది.మహబూబ్‌నగర్ జిల్లా నుండి యువనేత జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి కూడా పోటీ పడుతున్నట్లు వార్తలు వస్తున్నాయి. యువ కోటా,రేవంత్ వర్గం కావడంతో మంత్రి పదవి ఆశిస్తున్నట్లు వినికిడి.సామాజిక వర్గాల సమీకరణాల నేపథ్యంలో ఇందులో ఎవరికి మంత్రి దక్కనుందోననే ఆసక్తి సర్వత్రా వ్యక్తమవుతుంది. ఎస్టీ,ఎస్సీ కోటాలో పెద్ద డిమాండ్ ప్రస్తుత మంత్రి వర్గంలో ఎస్టీ సామాజిక వర్గం నుండి మంత్రి స్థానం లేకపోవడంతో నల్గొండ జిల్లా దేవరకొండ నుండి ఎమ్మెల్యేగా ఉన్న నేనావత్ బాలూ నాయక్ పేరు బలంగా వినిపిస్తుంది.తెలంగాణ ఉద్యమంలో క్రియాశీలక పాత్ర పోషించిన ఎస్టీ ముఖ్యనేతగా,పార్టీ విధేయుడిగా ఉన్నారు.లంబాడా సామాజికవర్గం నుంచి ఒక్క మంత్రి కూడా లేరనే వాదన పార్టీని ఆలోచింప చేసే అవకాశం ఉంది. ఇదే సామాజిక వర్గానికి చెందిన మహబూబాబాద్ జిల్లా డోర్నకల్ ఎమ్మెల్యే రాంచందర్ నాయక్ కూడా గట్టిగానే ప్రయత్నాలు చేస్తున్నట్లు తెలుస్తోంది.సీతక్క ఆదివాసీ కావడం,మహిళా కోటాలో మంత్రి కావడంతో తర్వాత మరో గిరిజన మంత్రి కావాలనే డిమాండ్ కనిపిస్తుంది.ఎస్సీ సామాజిక వర్గం నుండి ప్రస్తుత స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ స్పీకర్ పదవి నుంచి తప్పుకుని మంత్రిగా రావడానికి సుముఖత వ్యక్తం చేస్తున్నట్లు సమాచారం.అయితే ఇప్పటికే దళిత కోటా నుండి డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క,వివేక్ వెంకటస్వామి,అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మంత్రులుగా ఉన్నారు. ఇందులో ఇద్దరు మాల, ఒకరు మాదిగ సామాజిక వర్గం ఉండడంతో మరో మాదిగ ఎమ్మెల్యేకు మంత్రి పదవి వస్తే ఎస్సీ వర్గానికి న్యాయం జరిగినట్లు అవుతుందనే చర్చ జరుగుతుంది. అందులో నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం,తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ పేర్లు వినిపిస్తున్నాయి.అయితే ఇప్పటికే ఉమ్మడి నల్లగొండ జిల్లా నుండి ఇద్దరు మంత్రులు ఉండడంతో ఇది ఎంతవరకు ముందుకు వెళ్లే అవకాశం ఉందనే చర్చ నడుస్తుంది. వీరే కాకుండా ఇతర ముఖ్యులు కూడా పోటీలో ఉన్నట్లు తెలుస్తుంది.వారిలో ఉత్తర తెలంగాణ,బొగ్గు బెల్ట్ నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు కూడా ఉన్నారు.బీసీ (మున్నూరు కాపు) సామాజిక వర్గం నుండి బలమైన ప్రయత్నాలు చేస్తున్నట్లు తెలుస్తోంది.మరో నేత ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్‌మోహన్ రావు. కామారెడ్డి జిల్లాలో కేసీఆర్‌ను ఓడించిన చోట గెలిచారు.అందుకే తనకు ప్రాధాన్యత ఉంటుందని రాజకీయ సంకేతం ఇస్తున్నారు.బీసీ సామాజిక వర్గం నుండి పీసీసీ చీఫ్, ఎమ్మెల్సీ మహేశ్ కుమార్ గౌడ్ కూడా మంత్రి పదవి కోసం గట్టిగానే పట్టు పడుతున్నట్లు తెలుస్తోంది. పార్టీ పదవిలో ఉండి ప్రభుత్వంలోకి వస్తారా అనే సందేహం కూడా ఉంది.కానీ,బీసీ వర్గం నుంచి తీవ్ర ఒత్తిడి ఉండడంతో కొంత అవకాశం ఉన్నట్లు అనిపిస్తుంది.ఇక మహిళా కోటాలో ఎమ్మెల్సీ,స్టార్ క్యాంపెయినర్,రాములమ్మ ఇమేజ్ విజయశాంతి కూడా మంత్రి పదవి కోసం అస్త్రశస్త్రాలు ఉపయోగిస్తున్నట్లు టాక్.కానీ, పిసిసి చీఫ్ కి,ఈమెకు ప్రత్యక్ష ఎన్నికలో గెలవలేదనే అడ్డంకి కూడాఉంది. రేవంత్ వ్యూహం ఏంటి? గాంధీభవన్ వర్గాల సమాచారం ప్రకారం..సీఎం రేవంత్ రెడ్డి రెండు అంశాలపై ఫోకస్ పెట్టారని గుసగుసలు వినిపిస్తున్నాయి.పని చేయని మంత్రులకు ఉద్వాసన పలికే ఆలోచనలో ఉన్నట్లు వార్తలు వస్తున్నాయి.కొందరు సీనియర్ మంత్రులు సీఎం మాట వినడం లేదట,సొంత అజెండాతో నడుస్తున్నారట.పాలనలో వేగం లేదట,దీంతో పనితీరు బాగాలేని ఒకరిద్దరు మంత్రులను తప్పించి, కొత్త వారికి అవకాశం ఇచ్చి పాలనపై పూర్తి పట్టు సాధించాలనేది రేవంత్ ఆలోచనగా ఉన్నట్లుగా సమాచారం.దీనితో "నా టీం-నా ఆట" అనే సంకేతం పంపాలని చూస్తున్నారట.

సామాజిక,ప్రాంతీయ సమీకరణలు 2 మంత్రి పదవుల్లో ఒకటి రెడ్డి, రెండోది ఎస్టీ/బీసీ/మహిళ ఫార్ములాతో భర్తీ చేసే అవకాశం ఉందని ప్రచారం జరుగుతుంది. ఉమ్మడి ఆదిలాబాద్,నిజామాబాద్, మహబూబ్‌నగర్ జిల్లాలకు ప్రాధాన్యత ఇవ్వక తప్పదు.ఏది ఏమైనా,జరుగుతున్న ప్రచారం ఎట్లా ఉన్నా,హైకమాండ్ గ్రీన్ సిగ్నల్ ఇస్తేనే ఆ ఇద్దరూ మంత్రులుగా వస్తారు.ఎవరి వాదనలు ఎలా ఉన్నా,తుది నిర్ణయం మాత్రం ఢిల్లీ పెద్దలదే.రాహుల్ గాంధీ,ఖర్గే ఆమోదం లేకుండా విస్తరణ జరగడం అసాధ్యం.

### సీనియర్ల అసంతృప్తి

ఎవరిని తొలగించినా ఆ వర్గం అలక చెందే ప్రమాదం వుంటుంది.అది ప్రభుత్వ స్థిరత్వానికి ముప్పుగా పరిణమించే అవకాశం కనిపిస్తుంది. కుల సమీకరణల లెక్కలో ఇప్పటికే కేబినెట్‌లో రెడ్డి సామాజికవర్గం ఎక్కువైందనే విమర్శ ఉంది. మళ్లీ రెడ్డికి ఇస్తే బీసీ,ఎస్సీ, ఎస్టీ వర్గాలు గుర్రుగా ఉండే ఛాన్స్ లేకపోలేదు.

తదుపరి ఏం జరగొచ్చు? దసరా తర్వాత కేబినెట్ విస్తరణ ఉండొచ్చని ప్రచారం జరుగుతోంది. అంతకుముందు రేవంత్ ఢిల్లీ వెళ్లి అధిష్టానంతో చర్చించే అవకాశం ఉంది.ఇద్దరు మంత్రులను తొలగించి నలుగురిని తీసుకునే "2 ఔట్ -4 ఇన్" ఫార్ములా తెరపైకి వచ్చినా ఆశ్చర్యం లేదు.మొత్తానికి రెండు కుర్చీలు,12 మంది ఆశావాహులు.2 మంత్రి పదవుల కోసం ఫైట్ చేస్తుంటే,రేవంత్ పావులు ఎలా కదుపుతారో అని తెలంగాణ రాజకీయ,పౌర సమాజం ఆసక్తిగా ఎదురు చూస్తోంది.

# అరవింద్ మాట తీరు మార్చుకో:మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్

నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ మాట తీరు మార్చుకోవాలని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు.మంగళవారం హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ...రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డిపై అరవింద్ చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తూ,ఎంపీ అరవింద్ పై తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు.రాజ్యాంగబద్ధంగా ఎన్నికైన ముఖ్యమంత్రిని ఏకవచనంతో సంబోధించడం, వ్యక్తిగత వ్యాఖ్యలు చేయడం తగదని హితవు పలికారు.ధర్మపురి అరవింద్ రాజకీయ ఆరంభం కాంగ్రెస్ పార్టీ నుంచే జరిగిందని గుర్తు చేశారు.ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ పీసీసీ అధ్యక్షుడు డి.శ్రీనివాస్ వారసుడిగా రాజకీయాల్లోకి వచ్చిన అరవింద్ నోటికి వచ్చినట్లు మాట్లాడడం సరికాదన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ స్వయంగా సీఎం రేవంత్ రెడ్డిని ఉద్దేశించి "మేరాసే జోడో" అని మాట్లాడిన విషయాన్ని ప్రస్తావిస్తూ, దాని అర్థం ఏమిటో అరవింద్ చెప్పాలని ప్రశ్నించారు.సామాన్య కుటుంబంలో పుట్టిన రేవంత్ రెడ్డి జిల్లా పరిషత్ సభ్యుడిగా ప్రారంభించి ఎమ్మెల్సీ,ఎమ్మెల్యే, ఎంపీ,పీసీసీ అధ్యక్షుడిగా ఎదిగి ముఖ్యమంత్రి స్థాయికి చేరుకున్నారని కొనియాడారు. అలాంటి నాయకుడిని ఒక ఎంపీ ఏకవచనంతో సంబోధించడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు.కాంగ్రెస్ పార్టీ అన్ని వర్గాలకు న్యాయం చేసే సెక్యులర్ పార్టీ అని పేర్కొన్నారు.నాగ్‌పూర్‌లో ఆర్ఎస్ఎస్ నిర్ణయాలతో కాంగ్రెస్‌కు సంబంధం లేదన్నారు.ఎన్నికల సమయంలో ప్రజలను చైతన్యవంతులను చేసి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని అధికారంలోకి తీసుకొచ్చిన రేవంత్ రెడ్డి ప్రస్తుతం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని తెలిపారు.రాష్ట్రంలో వరి ధాన్యం కొనుగోళ్ల విషయంలో ఇబ్బందులు ఉన్నప్పటికీ,కేంద్రంతో మాట్లాడి సమస్య పరిష్కరించలేని బీజేపీ నాయకులు రాష్ట్ర ప్రభుత్వాన్ని విమర్శించడం విడ్డూరమన్నారు.గత మూడు పంటల ధాన్యం నిల్వలు రైస్ మిల్లుల్లో పేరుకుపోయాయని, వాటిని ఎఫ్‌సీఐ ద్వారా కొనుగోలు చేయించేలా బీజేపీ ఎందుకు ఒత్తిడి తీసుకురావడం లేదని ప్రశ్నించారు. మొక్కజొన్న రైతుల పరిస్థితిపై కూడా కేంద్రం స్పందించాల్సిన అవసరం ఉందన్నారు.దామాషా ప్రకారం రాష్ట్రానికి రావాల్సిన నిధులు ఎందుకు రావడం లేదని కేంద్రాన్ని బీజేపీ నేతలు ఎందుకు ప్రశ్నించడం లేదని మంత్రి నిలదీశారు.సాంఘిక సంక్షేమ శాఖకు రావాల్సిన నిధులు కూడా కేంద్రం విడుదల చేయకపోయినా రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సంక్షేమమే లక్ష్యంగా బిల్లులు చెల్లిస్తోందన్నారు. జగిత్యాల జిల్లా కేంద్రంలో కేంద్రీయ విద్యాలయానికి రెండెకరాల భూమి కేటాయించగా,ఆ జీవో ప్రతిని ఎంపీ అరవింద్ చింపడాన్ని మంత్రి తీవ్రంగా తప్పుబట్టారు. అవసరమైతే మరో మూడు ఎకరాలు కూడా కేటాయించే వాళ్లమని తెలిపారు.విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని కేంద్రీయ విద్యాలయానికి రెండు ఎకరాలు,యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్‌కు 10 ఎకరాలు కేటాయించామని చెప్పారు. రైతులకు ఉపయోగపడే పరిశోధన కేంద్రాలకు అనుగుణంగా ప్రభుత్వ నిబంధనల మేరకే భూములు కేటాయించామని వివరించారు. జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్‌పై కూడా ఇష్టం వచ్చినట్లు మాట్లాడటం సరికాదని పేర్కొన్నారు.ప్రజా సమస్యలపై కేంద్రంపై ఒత్తిడి తీసుకురావాల్సిన ఎంపీ అరవింద్,వ్యక్తిగత విమర్శలకే పరిమితమవుతున్నారని విమర్శించారు.ఇకనైనా తన మాట తీరు మార్చుకోవాలని మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ సూచించారు.

## తెలంగాణ అధికారి 100 కోట్ల అవినీతి ఇది రికార్డు లకే రికార్డు.

మంగళవారం ఉదయం నుంచి ఈ తనిఖీలు మొదలయ్యాయి. హైదరాబాద్ మెట్రో వాటర్ సప్లై బోర్డు రెడ్ హిల్స్ డివిజన్ జనరల్ మేనేజర్ కుమార్ ఇంట్లో ఏసీబీ అధికారులు విస్తృతంగా తనిఖీలు చేపట్టారు. ఆయన నివాసం ఉంటున్న మల్లాపూర్ లోని వెంకటరమణ కాలనీలో తనిఖీలు మొదలు పెట్టిన అధికారులు 1.05 లిక్విడ్ క్యాష్ సీజ్ చేశారు. ఒక దశలో కరెన్సీ కట్టలను లెక్కించే క్రమంలో యంత్రాలు మొరాయించినట్లు తెలుస్తోంది. కేజీ బంగారు ఆభరణాలు ఇతర ఆస్తి పత్రాలను ఏసీబీ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. కుమార్ పేరు మీద నిజామాబాద్ ప్రాంతంలో మూడు ఎకరాల వ్యవసాయ భూమి ఉంది. బహిరంగ మార్కెట్లో దీని విలువ ఎక్కువగా ఉంటుంది. ఇది మాత్రమే కాకుండా ఇంకా అనేక ఆస్తులను అధికారులు గుర్తించారు. హైదరాబాద్ నగరంలో అత్యంత ఖరీదైన ప్రాంతాలలో 9 విలాసవంతమైన ప్లాట్లు ఉన్నాయి. బంగారం, భూములు, ఇతర ఆస్తులను లెక్కిస్తే వాటి విలువ 100 కోట్లుగా తేలింది. కుమార్ నివాసంతో పాటు పలుచోట్ల అధికారులు సోదాలు నిర్వహిస్తున్నారు. ఇప్పటికే కుమార్ మీద అధికారులకు చాలా ఫిర్యాదులు అందాయి. కొద్దిరోజులుగా కుమార్ మీద ఏసీబీ అధికారులు దృష్టి పెట్టారు. ఆయన మీద వచ్చిన ఆరోపణలను రూఢీ చేసుకున్నారు. అనేక ఆధారాలు సేకరించిన తర్వాత మంగళవారం మెరుపు దాడులు మొదలు పెట్టారు. ఉదయం నుంచి ఇప్పటివరకు అధికారులు తనిఖీలు చేస్తూనే ఉన్నారు. మెట్రో వాటర్ సప్లై బోర్డులో కుమార్ కొంతకాలంగా అవినీతి అక్రమాలకు పాల్పడుతున్నారు. ప్రభుత్వానికి చెందాల్సిన సొమ్మును తన జేబులో వేసుకుంటున్నారు. ఇష్టానుసారంగా వ్యవహరిస్తూ కిందిస్థాయి సిబ్బందికి మాత్రమే కాదు. పై స్థాయి అధికారులకు కూడా తలనొప్పిగా మారిపోయారు. దీంతో ఇన్ని రోజులకు కుమార్ అవినీతి బాగోతం బయటపడింది.

## తెలంగాణ ప్రజలకు రెయిన్ అలర్ట్...!

తెలంగాణలో ఎండలు తీవ్రత రోజురోజుకు పెరుగుతోంది.పలు జిల్లాల్లో రికార్డు స్థాయి ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి.ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 4గంటల వరకు ఎండ తీవ్రతతో ప్రజలు బయటకు వచ్చేందుకు జంకుతున్నారు.పలు ప్రాంతాల్లో ఈదురుగాలులతో కూడిన వర్షాలు కురుస్తున్నా ఎండల వేడిమి నుంచి ఉపశమనం లభించడం లేదు.ఇలాంటి సమయంలో వాతావరణ శాఖ తెలంగాణ ప్రజలకు చల్లని కబురు చెప్పింది. రాష్ట్రంలోకి నైరుతి రుతుపవనాల రాకకు అనుకూల పరిస్థితులు ఏర్పడ్డాయని,త్వరలోనే తెలంగాణలోకి రుతుపవనాలు ఎంట్రీ ఇవ్వబోతున్నాయని తెలిపింది.వాతావరణశాఖ తెలిపిన వివరాల ప్రకారం..తెలంగాణలోకి నైరుతి రుతుపవనాల రాకకు అనుకూల పరిస్థితులు ఏర్పడ్డాయి.రుతుపవనాలు ఇప్పటికే బంగాళాఖాతం వైపు వేగంగా విస్తరిస్తున్నాయి. రుతుపవనాల కదలికల ప్రభావంతో మంగళ,బుధవారాల్లో తెలంగాణలోని పలు జిల్లాల్లో ఉరుములు,మెరుపులతో కూడిన తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ పేర్కొంది.వర్షాలు పడే సమయంలో గంటలకు 40 నుంచి 50 కిలోమీటర్ల వేగంతో బలమైన ఈదురుగాలులు వీచే ప్రమాదం ఉందని అధికారులు హెచ్చరించారు.తెలంగాణ వ్యాప్తంగా ప్రస్తుతం ఎండల తీవ్రత ఎక్కువగా ఉంది.పలు జిల్లాల్లో రికార్డు స్థాయిలో ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి.రుతుపవనాలు వేగంగా కదులుతుండటంతో రాష్ట్రంలో వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ తెలిపింది.

# నేడు మెడికల్ షాప్స్ బంద్



తెహల్కా హైదరాబాద్ :

దేశవ్యాప్తంగా ఔషధ వ్యాపారులకు సంబంధించిన పలు సమస్యల పరిష్కారం కోరుతూ భారతదేశంలోని కెమిస్టులు, డ్రగ్గిస్టులు నేడు (బుధవారం) ఒకరోజు సమ్మెకు పిలుపునిచ్చిన నేపథ్యంలో మల్కాజిగిరి ఈసీఎల్ కెమిస్టులు అండ్ డ్రగ్గిస్టులు సంఘం పూర్తి మద్దతు ప్రకటించింది. ఈ సమ్మెలో భాగంగా మల్కాజిగిరి, ఈసీఎల్ పరిధిలోని మెడికల్ షాపులు స్వచ్ఛందంగా మూసివేయనున్నట్లు సంఘం ప్రతినిధులు తెలిపారు. ఆన్‌లైన్‌లో అనధికారికంగా మందుల విక్రయం, చిన్న వ్యాపారులపై పెరుగుతున్న ఆర్థిక భారం, డ్రగ్ లైసెన్స్ సమస్యలు, వ్యాపార రక్షణ వంటి ప్రధాన డిమాండ్ల పరిష్కారం కోసం ఈ నిరసన చేపడుతున్నట్లు వెల్లడించారు. ప్రజలు అత్యవసర మందులను ముందుగానే కొనుగోలు చేసుకోవాలని, సమ్మెకు సహకరించాలని సంఘం విజ్ఞప్తి చేసింది. ఈ కార్యక్రమంలో మల్కాజిగిరి, ఈసీఎల్ ప్రాంతాల కెమిస్టులు, డ్రగ్గిస్టులు పెద్ద సంఖ్యలో పాల్గొననున్నట్లు తెలిపారు.

# పెండింగ్ కేసులు లేకుండా వేగంగా దర్యాప్తు పూర్తి చేయాలి

నల్లగొండ ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఆదేశాలు

జిల్లా పోలీస్ అధికారులతో నేర సమీక్ష సమావేశం

తెహల్కా, మే 19 నల్లగొండ:




జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణ, నేర నియంత్రణ,రోడ్డు ప్రమాదాల నివారణ,మాదకద్రవ్యాల నియంత్రణతో పాటు ప్రజలకు మెరుగైన పోలీస్ సేవలు అందించే దిశగా అధికారులు సమర్థవంతంగా పనిచేయాలని జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ అధికారులను ఆదేశించారు.మంగళవారం నిర్వహించిన నెలవారీ నేర సమీక్ష సమావేశంలో ఎస్పీ మాట్లాడుతూ... జిల్లాలో నమోదైన పోక్సో,గ్రేవ్, నాన్-గ్రేవ్,ఎస్సీ/ఎస్టీ అట్రాసిటీ కేసుల పురోగతి,పెండింగ్ కేసుల స్థితి,కోర్టు విచారణలు,నేరస్తులకు శిక్షలు పడేలా తీసుకుంటున్న చర్యలపై అధికారులను అడిగి తెలుసుకున్నారు.యూఐ కేసుల్లో దర్యాప్తు వేగవంతం చేసి కోర్టుల్లో చార్జ్‌షీట్లు సకాలంలో దాఖలు చేయాలని సూచించారు. కోర్టు అధికారులతో సమన్వయం పెంచుకుని సీసీ నంబర్లు పెండింగ్, వారెంట్ల అమలు,పెండింగ్ సమన్ల తక్షణ అమలుపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆదేశించారు.ఎన్‌డీపీఎస్ కేసుల్లో నిందితులకు కఠిన శిక్షలు పడేలా దర్యాప్తు చేపట్టాలని, మాదకద్రవ్యాల సరఫరా,రవాణా, వినియోగంపై కట్టుదిట్టమైన నిఘా కొనసాగించాలని సూచించారు. పాఠశాలలు,కళాశాలలు,హాస్టళ్లు,ప్రజా ప్రదేశాల వద్ద ప్రత్యేక తనిఖీలు నిర్వహిస్తూ యువత మాదకద్రవ్యాల బారిన పడకుండా అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని తెలిపారు.జిల్లాలో పెరుగుతున్న రోడ్డు ప్రమాదాల దృష్ట్యా నేషనల్ హైవేలు,స్టేట్ హైవేలు,ప్రమాదకర కూడళ్ల వద్ద ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని ఎస్పీ ఆదేశించారు.అధిక వేగం, నిర్లక్ష్య డ్రైవింగ్,మద్యం సేవించి వాహనాలు నడపడం వంటి ఉల్లంఘనలపై కఠిన చర్యలు తీసుకోవాలని తెలిపారు.డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు ముమ్మరం చేయడంతో పాటు హెల్మెట్, సీట్‌బెల్ట్ నిబంధనలు కచ్చితంగా అమలు చేయాలని సూచించారు. ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో విజిబుల్ పోలీసింగ్ పెంచాలని,రాత్రి వేళల్లో పెట్రోలింగ్‌ను మరింత బలోపేతం చేయాలని ఆదేశించారు. దొంగతనాలు,చోరీలు,చైన్ స్నాచింగ్ వంటి నేరాల నివారణకు రాత్రి, పగలు గస్తీలు నిర్వహించాలని, హిస్టరీ షీటర్లు,రౌడీ షీటర్ల కదలికలపై నిరంతర నిఘా ఉంచాలని తెలిపారు.ప్రాపర్టీ కేసుల్లో రికవరీపై ప్రత్యేక దృష్టి సారించి బాధితులకు స్వాధీనం చేసిన ఆస్తులను త్వరితగతిన అందజేయాలని సూచించారు. డయల్-100కు వచ్చే ప్రతి కాల్‌పై వెంటనే స్పందించి సంఘటన స్థలానికి తక్షణమే చేరుకోవాలని, బాధితులతో మర్యాదపూర్వకంగా వ్యవహరించి సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఎస్పీ అధికారులకు సూచించారు.ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులను నిర్లక్ష్యం చేయకుండా ప్రతి కేసును బాధ్యతగా విచారణ చేయాలని ఆదేశించారు.సైబర్ నేరాలపై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలని,సోషల్ మీడియా ద్వారా జరుగుతున్న మోసాలపై అప్రమత్తంగా ఉండేలా ప్రచార కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. బ్యాంక్ మోసాలు,ఓటీపీ మోసాలు, ఫేక్ లింకులు,ఆన్‌లైన్ ఫ్రాడ్‌లపై గ్రామ స్థాయిలో కూడా అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని తెలిపారు.ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో సీసీ కెమెరాల ఏర్పాటు పెంచేలా ప్రజలు,వ్యాపార సంస్థల యజమానులతో సమావేశాలు నిర్వహించాలని సూచించిన ఎస్పీ,నేరాల నియంత్రణలో సీసీ కెమెరాలు కీలక పాత్ర పోషిస్తున్నాయని తెలిపారు.పోలీస్ అధికారులు ప్రజలతో స్నేహపూర్వకంగా వ్యవహరించాలని,పోలీస్ స్టేషన్‌కు వచ్చే ప్రతి వ్యక్తికి గౌరవప్రదమైన సేవలు అందించాలని పేర్కొన్నారు. శాంతిభద్రతల పరిరక్షణలో ఎలాంటి నిర్లక్ష్యం సహించబోమని హెచ్చరించారు.ఈ సమావేశంలో అడిషనల్ ఎస్పీ రమేష్,ఎస్బీ డీఎస్పీ మల్లారెడ్డి,నల్లగొండ డీఎస్పీ శివరాంరెడ్డి,మిర్యాలగూడ డీఎస్పీ రాజశేఖర్ రాజు,దేవరకొండ డీఎస్పీ శ్రీనివాసరావు,డీసీఆర్‌బీ డీఎస్పీ రవి,సైబర్ క్రైమ్ డీఎస్పీ లక్ష్మీనారాయణ,సీఐలు,ఎస్ఐలు,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# తుర్కపల్లి మండలం మల్కాపురం లోనిఇటుకల బట్టీని సందర్శించిన

-జిల్లా కార్యదర్శి వి మాధవిలత.

యాదాద్రి భువనగిరి తేహెల్క న్యూస్:



జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ, యాదాద్రి భువనగిరి అధ్యక్షులు జిల్లా ప్రధాన న్యాయ మూర్తి ఎ. జ యరాజు వారి సూచనల మేర కు సంస్థ కార్యదర్శి వి మాధవి లత తుర్కపల్లి మండలంలోని మల్కా పురంలోని ఇటుకల బట్టీని సంద ర్శించి కార్మికులు వారి కుటుంబ సభ్యులతో ముఖాముఖి జరిపి వారి హక్కుల గురించి వివరించి, సంక్షేమ పథకాలు పొందటానికి తప్పనిసరిగా గుర్తింపు కార్డులు పొందాలని,తిరిగి ఒరిస్సాకు వెళ్లి న వారి పిల్లల భవిష్యత్తుకై అక్కడ చదువులను కొనసాగించాలని తెలిపి ఏదైనా న్యాయ సహాయం కోసం న్యాయ సేవ సంస్థలను ఆశ్ర యించవచ్చుని లేదా 15100 కు ఫోన్ చేసి న్యాయ సహాయం పొం దవచ్చని తెలిపారు. అదే మండలంలోని మాల్యాల గ్రా మములోని ఐ. కె. పి కేంద్రములో నున్న రైతులు,వర్కర్స్ తో సమా వేశమై వారికి అందె వేతనాలు, తూకంలలో జరిగే ఇబ్బందులు అడిగి తెలుసుకొని,రైతులు నకిలి విత్తనాలపై అప్రమత్తమై ఉండాల ని,భువనగిరి, రామన్నపేట రైతు వేదికలలో రైతులకుతగిన న్యాయ సహాయం, సలహాలకై న్యాయ స హాయ కేంద్రాలను ఏర్పాటు చేసి నట్లు తెలిపి ఏదైనా న్యాయ సహా యం కోసం 15100 ను సద్విని యోగం చేసుకోవాల్సిందిగా తెలి పారు ఆ తదుపరి బొమ్మలరామారంలో ని జి సి యం బాలల,బాలికల సంరక్షణ కేంద్రాల ను సందర్శించి వసతులు తదితర అంశాలపై సమీక్షంచి నిర్వాహకు లకు తగిన సూచనలు చేసారు. బాలికల కుట్టిన వివిధ దుస్తులను వీక్షించి బాలికల ప్రతిభను ప్రశం సించారు . ఈ కార్యక్రమాలలో ఇటుక బట్టీ కార్మికులు,రైతులు,ఐ కె పి కేంద్రం ఇంచార్జీలు,సిసిఐ నిర్వాహకులు, బాలికలు,బాలలు పాల్గొన్నారు.

# లారీ ఓనర్స్ అసోసియేషన్ ఆధ్వ ర్యంలో మోటార్ వెహికల్ ఇన్స్పె క్టర్‌కు వినతిపత్రం





యాదాద్రి భువనగిరి. తేహెల్క న్యూస్:

యాదాద్రి భువనగిరి జిల్లా కొత్తపే ట బిల్డింగ్ మెటీరియల్ లారీ ఓన ర్స్ అసోసియేషన్ సభ్యులు తమ లారీలను ధాన్యం రవాణాకు బల వంతంగా పంపొద్దంటూ అధికారు లకు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. అసోసియేషన్ ప్రతినిధులుమాట్లా డుతూ... ప్రతి ఏడాది ధాన్యం రవాణా సమ స్య ఎదురవుతోందని తెలిపారు. ప్రభుత్వం ధాన్యం రవాణా కోసం ప్రత్యేకంగా కాంట్రాక్టులు ఇచ్చిన ప్పటికీ,కాంట్రాక్టర్లు సరిపడా లారీ లను సమకూర్చకుండా ఇసుక లారీలను బలవంతంగా వినియో గిస్తున్నారని ఆరోపించారు. మా లారీలు ప్రధానంగా ఇసుక రవాణాకు మాత్రమే ఉపయోగప డతాయని,ఆన్లైన్ బుకింగ్ ప్రకారం సమయపాలన పాటిస్తూ పనిచే యాల్సి ఉంటుందని చెప్పారు. ఇసుక లారీల్లో ధాన్యం రవాణాకు అవసరమైన పట్టాలు,తాడులు వంటి సౌకర్యాలు ఉండవని తెలి పారు.అదేవిధంగా ధాన్యం లోడిం గ్,అన్‌లోడింగ్ ప్రక్రియలో రోజులు తరబడి వేచి ఉండాల్సి రావడం వల్ల డ్రైవర్లు తీవ్ర ఇబ్బందులు ఎ దుర్కొంటున్నారని పేర్కొన్నారు. కొన్ని సందర్భాల్లో లారీలు అన్‌లో డ్ కాకపోవడంతో డ్రైవర్లు వాహ నాలను అక్కడే వదిలేసి వెళ్లిపో వాల్సిన పరిస్థితులు కూడా ఏర్ప డుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.ధాన్యం రవాణా బాధ్యత పూర్తిగా కాంట్రాక్టర్లు,ఐకెపి అధికా రులదేనని,వారు సరైన కిరాయిలు చెల్లిస్తూ రవాణా సక్రమంగా నిర్వ హించాలని డిమాండ్ చేశారు. ఇసుక రవాణాతో జీవనం సాగిస్తు న్న తమ లారీ యజమానులు, డ్రైవర్ల ఉపాధి దెబ్బతింటోందని తెలిపారు.ప్రభుత్వం నిర్ణయాలకు ఎప్పటికప్పుడు సహకరిస్తున్నప్ప టికీ,తమ పై బలవంతపు ఒత్తిళ్లు తేవడం సరికాదన్నారు.ఇక పై మా ఇసుక లారీలను ధాన్యం లోడ్ల కో సం బలవంతంగా ఆపకుండ

# మీ సమస్యకు తోడుగా నేను కూడా పోరాడుతా

-సెంట్రింగ్ బంద్ మద్దతుకు లేబర్ కార్డు పంపిణీ కార్యక్రమం

-ఎల్బీనగర్ శాసనసభ్యులు దేవి రెడ్డి సుధీర్ రెడ్డి.

ఎల్బీనగర్, మే 19,తేహల్కా న్యూస్ ప్రతినిధి మురళీ మోహన్ గౌడ్.



సెంట్రింగ్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఈ రోజు బి.ఎన్.రెడ్డి.నగర్ డివిజన్ పరిధిలోని టీచర్స్ కాలనీ నందు సెంట్రింగ్ కాంట్రాక్టర్ అసోసియేషన్ నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎల్బీనగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా సుధీర్ రెడ్డి మాట్లాడుతూ పెరుగుతున్న ధరలకు అనుగుణంగా వేతనాలు పెంచాలని,కార్మికులకు భద్రతా పరికరాలు అందించాలని, పని సమయంలో ప్రమాదాలకు గురైన వారికి తగిన నష్టపరిహారం కల్పించాలని వారు ప్రభుత్వాన్ని కోరారు నిర్మాణ రంగంలో కీలక పాత్ర పోషిస్తున్న సెంట్రింగ్ కార్మికుల సంక్షేమం పట్ల ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. కార్మికుల హక్కుల పరిరక్షణ కోసం అవసరమైతే ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. మీయొక్క కష్ట సుఖాలల్లో తోడుగా ఉంటా, మీరందరూ క్రమశిక్షణగా ఉండి ఓపికతో పోరాటం చేయండి మీతో పాటు పోరాడుత అని అన్నారు.అనంతరం పలువురి సభ్యులకు సుధీర్ రెడ్డి లేబర్ కార్డులు అందజేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో బి.యన్.రెడ్డి నగర్ డివిజన్ బారాస పార్టీ అధ్యక్షులు కటికరెడ్డి అరవింద్ రెడ్డి, ఉద్యమకారులు మాధవరం నరసింహారావు, మల్లేష్ గౌడ్, అధ్యక్షులు నర్సింహా, ఉపాధ్యక్షులు రాఘవేంద్ర, ప్రధాన కార్యదర్శి గోవింద్, కార్యదర్శి అంజి, కోశాధికారి ఆంజనేయులు పలువురు కార్మిక సంఘాల నాయకులు,ప్రజాప్రతినిధులు మరియు స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా మంత్రులు, ఎమ్మెల్యేలతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భేటీ





తెహల్కా, హైదాబాద్:

పాలమూరు- రంగారెడ్డి ఎత్తిపోతల ప్రాజెక్టుకు సంబంధించి భూసేకరణ ప్రక్రియను దగ్గరుండి యుద్ధ ప్రాతిపదికన పూర్తిచేయించాలని సీఎం ఆదేశించారు. జిల్లాలోని ఇతర ప్రాజెక్టులకు సంబంధించి వీలయినంత త్వరగా భూసేకరణ పూర్తి చేయాలని భూసేకరణ అధికారులకు సూచించారు. నిధుల విషయంలో జాప్యం జరగకుండా వెంటనే చెల్లింపులు జరిగేలా చూస్తానని హామీ ఇచ్చారు. జిల్లాలోని ఇతర ప్రాజెక్టులకు సంబంధించి పెండింగ్ బిల్లులను చెల్లించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ఉమ్మడి పాలమూరు జిల్లాలోని సాగునీటి ప్రాజెక్టులపై జిల్లా మంత్రులు సంబంధిత జిల్లా అధికారులతో సమీక్ష నిర్వహించి ప్రాజెక్టుల పురోగతిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని ఆదేశించారు. ఈ భేటీలో మంత్రులు జూపల్లి కృష్ణారావు, వాకిటి శ్రీహరి, ప్రభుత్వ విప్ యెన్నం శ్రీనివాస్ రెడ్డి, ఎమ్మెల్యేలు కసిరెడ్డి నారాయణరెడ్డి, మధుసూదన్ రెడ్డి, మేఘా రెడ్డి, రాకేశ్ రెడ్డి, వంశీకృష్ణ, వీర్లపల్లి శంకరయ్య, బండ్లకృష్ణమోహన్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు పాల్గొన్నారు.

# సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకొని ముందుకు సాగాలి

-పలువురు సీనియర్ జర్నలిస్టులు

తెహల్కా , హైదరాబాద్:

నేటి డిజిటల్ యుగంలో జర్నలిజం రంగం వేగంగా మారుతున్న నేపథ్యంలో మీడియా వృత్తిదారులు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకొని ముందుకు సాగాలని పలువురు సీనియర్ జర్నలిస్టులు అభిప్రాయపడ్డారు. తెలంగాణ, మీడియా అకాడమీ, చైర్మన్ కె. శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షతన నాంపల్లిలోని మీడియా అకాడమీ భవనంలో మంగళవారం నిర్వహించిన జర్నలిస్టుల చర్చా కార్యక్రమంలో పలువురు సీనియర్ జర్నలిస్టులు, అకాడమీకి అనుబంధ సభ్యులు పాల్గొని మీడియా రంగ భవిష్యత్ దిశ, డిజిటలైజేషన్, మీడియా చట్టాలు, శిక్షణ కార్యక్రమాలు, జర్నలిస్టుల సంక్షేమ అంశాలపై విస్తృతంగా చర్చించారు. ఈ సందర్భంగా ప్రత్యేక ప్రధాన కమిషనర్, సమాచార అండ్ పౌర సంబంధాల శాఖ జి. ముకుంద్ రెడ్డి, కార్యక్రమంలో పాల్గొని జర్నలిస్టులను అభినందించారు. జర్నలిజం డిగ్రీ చదివే రోజుల్లో పత్రికల ఎడిటోరియల్స్ చదవడం ద్వారా సివిల్ సర్వీసులపై ఆసక్తి పెరిగిందని, అదే తన విజయానికి పునాది అయిందని తెలిపారు. నేడు మీ అందరి ముందుకు రావడం ఆనందంగా ఉందని పేర్కొన్నారు. ఈ సమావేశంలో ఐ. వెంకట్ రావు మాట్లాడుతూ మీడియా అకాడమీ చేపడుతున్న కార్యక్రమాలను అభినందిస్తూ, మరిన్ని పుస్తకాలను అకాడమీకి అందజేస్తానని తెలిపారు. మాజీ ఎమ్మెల్సీ అమీర్ అలీ ఖాన్ మాట్లాడుతూ , జర్నలిజం తనకు ధైర్యం, గుర్తింపు ఇచ్చిందని పేర్కొంటూ అకాడమీకి కృతజ్ఞతలు తెలిపారు. ఉదుముల సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ, ఆధునిక జర్నలిజానికి అనుగుణంగా అకాడమీ డిజిటల్ క్లాసులు, ఇంక్యూబేటర్ ఏర్పాటు చేయాలని, గ్యాగ్ ఆర్డర్ వంటి అంశాలపై చర్చలు నిర్వహించాలని సూచించారు. దేవులపల్లి అమర్ మాట్లాడుతూ 16 మంది వెటరన్ జర్నలిస్టుల వీడియోలను పుస్తకాల రూపంలో తీసుకురావాలని కోరారు. కార్యక్రమంలో



పాల్గొన్న పలువురు సభ్యులు మీడియా రంగంలో కృత్రిమ మేధస్సు (ఏఐ) ప్రభావం పెరుగుతోందని, జర్నలిస్టులు నూతన సాంకేతిక పరిజ్ఞానంపై అవగాహన పెంపొందించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. మీడియా అకాడమీ ఆధ్వర్యంలో జర్నలిస్టులకు ఆధునిక శిక్షణా కార్యక్రమాలు, ఇంటర్న్‌షిప్ ప్రోగ్రాములు, డెస్క్ జర్నలిస్టులకు ప్రత్యేక శిక్షణలు నిర్వహించాల్సిన అవసరం ఉందని సూచించారు. అకాడమీ భవనంలోని డిజిటల్ సదుపాయాలు, ఆధునిక ఆడిటోరియం, బోర్డు రూమ్, లైబ్రరీ, కంప్యూటర్ రూమ్ వంటి వసతులను మరింత సమర్థవంతంగా వినియోగించి జర్నలిస్టులకు ప్రయోజనం కలిగించాలని అభిప్రాయపడ్డారు. పాత పత్రికలు, అరుదైన పుస్తకాలు, నిజాం కాలం నాటి ప్రచురణలు, తెలుగు గ్రంథాలు తదితరాలను డిజిటలైజ్ చేసి భవిష్యత్ తరాలకు అందుబాటులో ఉంచాలని సూచించారు. పలువురు సీనియర్ జర్నలిస్టులు తమ వద్దనున్న విలువైన పుస్తకాలను మీడియా అకాడమీ లైబ్రరీకి విరాళంగా అందిస్తామని తెలిపారు. సీనియర్ జర్నలిస్టులు మాట్లాడుతూ, మీడియా చట్టాలలో కాలానుగుణ మార్పులు అవసరమని, సోషల్ మీడియాకు ప్రత్యేక ప్రవర్తనా నియమావళి తీసుకురావాలని పేర్కొన్నారు. మహిళా జర్నలిస్టులు , గ్రామీణ ప్రాంత జర్నలిస్టుల కోసం ప్రత్యేక శిక్షణా కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. జర్నలిజం అనేది సమాజానికి అద్దం పట్టే వృత్తి అని, భయపడకుండా నిజాయితీతో వార్తలను ప్రజలకు అందించాల్సిన బాధ్యత జర్నలిస్టులపై ఉందని పలువురు వక్తలు



పేర్కొన్నారు. మీడియా అకాడమీ 1996 నుండి జర్నలిస్టుల అభివృద్ధికి విశేష సేవలు అందిస్తోందని, పుస్తక ప్రచురణలు, మోనోగ్రాఫ్‌లు, శిక్షణా కార్యక్రమాలు మీడియా రంగానికి ఎంతో ఉపయోగపడుతున్నాయని అభినందించారు. ఈ సమావేశంలో తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ కె. శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షతన జరిగిన చర్చా కార్యక్రమంలో ప్రత్యేక ప్రధాన కమిషనర్ జి. ముకుంద్ రెడ్డి తో పాటు సీనియర్ జర్నలిస్టులు ఐ. వెంకట్ రావు, కె. రాంచందర్ మూర్తి, కేశవరావు దాసు, ఎస్. నాగేష్ కుమార్, డి. అమర్, బండారు శ్రీనివాస్ రావు, రవీందర్, దిలీప్ రెడ్డి, శ్రీధర్, ఎం. సుబ్బారావు, జగన్, ఆర్.వి. రామారావు, ఎస్. వినయ్ కుమార్, వై. నరేందర్ రెడ్డి, విరాహత్ అలీ, ఉదుముల సుధాకర్ రెడ్డి, అమీర్ అలీ ఖాన్ తదితరులు పాల్గొని మీడియా రంగంలో వస్తున్న మార్పులు, డిజిటలైజేషన్, జర్నలిస్టుల శిక్షణ, మీడియా చట్టాలు, సోషల్ మీడియా ప్రభావం, పుస్తక ప్రచురణలు, అకాడమీ భవిష్యత్ కార్యాచరణపై తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మీడియా అకాడమీ చేపడుతున్న కార్యక్రమాలను పలువురు ప్రశంసించారు. జర్నలిస్టుల సంక్షేమం, శిక్షణ, డిజిటలైజేషన్, మీడియా ఆధునీకరణ దిశగా అకాడమీ మరింత ముందుకు సాగాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా సమావేశానికి హాజరైన ప్రముఖులందరిని తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ కె. శ్రీనివాస్ రెడ్డి, కార్యదర్శి నాగులపల్లి వెంకటేశ్వర రావు సంయుక్తంగా శాలువాలతో సీనియర్ జర్నలిస్టులను సత్కరించారు.

# రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవానికి ముమ్మరంగా ఏర్పాట్లు





-రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వికాస్ రాజ్

తెహల్కా హైదరాబాద్:

జూన్ 2న రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించేందుకు తగు ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వికాస్ రాజ్ ఉన్నతాధికారులను ఆదేశించారు. మంగళవారం డా.బి.ఆర్. అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో సంబంధిత అధికారులతో ఏర్పాట్లపై సమీక్షించారు. రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను సికింద్రాబాద్‌లోని పరేడ్ గ్రౌండ్స్ లో ఘనంగా నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. ముఖ్యమంత్రి ముందుగా గన్ పార్క్ ను సందర్శించి తెలంగాణ అమరవీరుల స్థూపం వద్ద అమరవీరులకు నివాళులర్పించిన అనంతరం పరేడ్ గ్రౌండ్ వేడుకల్లో పాల్గొంటారు. ఈ సందర్భంగా పరేడ్ గ్రౌండ్, గన్ పార్కు వద్ద చేయాల్సిన ఏర్పాట్లపై అధికారులకు ఆయన దిశానిర్దేశం చేశారు. ఈ వేడుకల ఏర్పా ట్లపై ప్రతి శాఖ నుంచి ఒక నోడల్ అధికారి నియ మించి సమన్వయంతో పని చేయాలని సూచించారు. ప్రముఖులు ప్రయాణించే మార్గాలలో అవసరమైన బందోబస్తు ఏర్పాటు చేయాలని, ముఖ్యంగా పరేడ్ గ్రౌండ్ కు వచ్చే వాహనాలకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా పార్కింగ్ ఏర్పాట్లు చేసి ట్రాఫిక్ రూట్ మ్యాప్‌ను సిద్ధం చేసి ట్రాఫిక్ కు అంతరాయం కలుగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని పోలీసు శాఖను ఆదేశించారు.వాటర్ ప్రూఫ్ షామియానాలు, బారికేడింగ్ ఏర్పాటు చేయాలని ఆర్అండ్‌బీ శాఖను ఆదేశించారు. సభా ప్రాంగణం, పరిసర ప్రాంతాల్లో పారిశుధ్య పనుల నిర్వహణ తోపాటు తాగునీటి సౌకర్యాలు ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. పండుగ వాతావరణాన్ని తలపించేలా కళాకారులతో ప్రదర్శనలు ఏర్పాటు చేయాలని సాంస్కృతిక శాఖను ఆయన ఆదేశించారు. నిరంతర విద్యుత్ సరఫరా, జనరేటర్ , నగరంలోని ప్రముఖ ప్రదేశాలైన అసెంబ్లీ, రాష్ట్ర సచివాలయం, చార్మినార్, ప్రజాభవన్, ఇతర ప్రభుత్వ కార్యాలయాలను విద్యుత్ దీపాలతో అలంకరించాలని విద్యుత్ శాఖ అధికారులకు సూచించారు. రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను విస్తృతంగా ప్రచారం చేసేందుకు లైవ్ టెలికాస్ట్ ఏర్పాట్లు చేయాలని సమాచార శాఖ స్పెషల్ కమిషనర్ ను ఆదేశించారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించాలని సూచించారు. ఈ నెల 25వ తేదీ నుంచి పరేడ్ గ్రౌండ్ వద్ద అన్ని విభాగాలు సంయుక్తంగా రిహార్సల్స్ చేపట్టాలని ఆదేశించారు. ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు నవీన్ మిట్టల్, హోంశాఖ ముఖ్య కార్యదర్శి శిఖా గోయల్, కార్యదర్శి రఘునందన్ రావు, డీజీపీ(లా అండ్ ఆర్డర్) మహేశ్ భగవత్, ఏడీజీ (ఇంటలిజెన్స్) విజయ్ కుమార్, టిజి జెన్కో సీఎండీ హరీష్, సమాచార పౌర సంబంధాల శాఖ స్పెషల్ కమిషనర్ ముకుంద రెడ్డి, జలమండలి ఎండీ అశోక్ రెడ్డి, ఇతర పోలీసు ఉన్నతాధికారులు, వివిధ శాఖల అధికారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

# నేడు దేశవ్యాప్తంగా మెడికల్ షాపుల బంద్

ఆన్‌లైన్ మందుల విక్రయాలకు నిరసనగా ఫార్మసిస్టుల ఆందోళన

తెహల్కా, మే 19:

దేశవ్యాప్తంగా నేడు మెడికల్ షాపులు బంద్ నిర్వహించనున్నట్లు ఔషధ వ్యాపార సంఘాలు ప్రకటించాయి.ఆన్‌లైన్ ద్వారా మందుల విక్రయాలు,ఇంటికే మందుల డెలివరీ సేవలను వ్యతిరేకిస్తూ ఈ బంద్‌కు పిలుపునిచ్చారు.దేశంలోని వేలాది ఫార్మసిస్టులు, మెడికల్ షాప్ యజమానులు ఈ నిరసనలో పాల్గొననున్నట్లు సమాచారం. ఫార్మసీ వ్యాపారుల అభిప్రాయం ప్రకారం,ఆన్‌లైన్‌లో




నియంత్రణ లేకుండా మందులు అమ్మడం వల్ల ప్రజల ఆరోగ్యానికి ముప్పు ఏర్పడే అవకాశం ఉందని అంటున్నారు. ముఖ్యంగా డాక్టర్ ప్రిస్క్రిప్షన్ అవసరమైన మందులు కూడా సులభంగా అందుబాటులోకి రావడం ఆందోళన కలిగిస్తోందని పేర్కొన్నారు.అలాగే చిన్న చిన్న మెడికల్ షాపుల వ్యాపారం తీవ్రంగా దెబ్బతింటోందని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఈ బంద్ నేపథ్యంలో రేపు చాలా ప్రాంతాల్లో మెడికల్ షాపులు మూతపడే అవకాశం ఉంది. అత్యవసర సేవల కోసం కొన్ని దుకాణాలు మాత్రమే తెరిచి ఉండొచ్చని తెలుస్తోంది.ప్రజలు ముందస్తుగా అవసరమైన మందులు కొనుగోలు చేసుకోవాలని ఫార్మసిస్టుల సంఘాలు సూచిస్తున్నాయి.


## బంగారం ధరలు

MANEPALLY DIGITAL GOLD APP

Google play App Store

GOLD & SILVER RATES

| | | | |
|---|---|---|---|
| 24 kt | ₹ | 1,57,040 | 10gms |
| 22 kt | ₹ | 1,43,950 | 10gms |
| SILVER | ₹ | 3,00,000 | 1kg |

Contact: 6309 111299 | 99120 10888


# సమాజ హితం కోసం మంచి పనులకు పాటుపడాలి

అసాంఘిక చర్యలకు, నేరాలకు పాల్పడితే రౌడీ షీట్స్ నమోదు చేస్తాం

పిడి యాక్ట్ నమోదు చేసి జైలుకు పంపిస్తాం

సూర్యాపేట జిల్లా ఎస్పి కె.నరసింహ




తెహల్కా మే 19 సూర్యాపేట:


కేసుల్లో సస్పెక్ట్ షీట్స్,హిస్టరీ షీట్స్, గంజాయి కేసుల్లో షీట్స్ ఉన్న వ్యక్తులకు సూర్యాపేట పట్టణ పోలీస్ స్టేషన్ నందు మంగళవారం డివిజన్ స్థాయి కౌన్సిలింగ్ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ కె.నరసింహ హాజరై మాట్లాడుతూ... గతంలో చేసిన పనుల నుండి పాఠాలు నేర్చుకుని సత్ప్రవర్తన కలిగి ఉండాలని సూచించారు. సమాజ హితం కోసం,మంచి పనుల కోసం పాటుపడాలని కోరారు.అసాంఘిక చర్యలకు, నేరాలకు పాల్పడుతూ ప్రజా జీవనానికి భంగం కలిగిస్తే రౌడీ షీట్స్,సస్పెక్ట్ షీట్స్ నమోదు చేస్తామని,పిడి యాక్ట్ పెట్టి జైలుకు పంపిస్తామని హెచ్చరించారు.ప్రతి నెలా కౌన్సిలింగ్ కార్యక్రమాలు నిర్వహిస్తామని,అందరిపై పోలీసు నిఘా ఉన్నది,ప్రస్తుత జీవన శైలి, ఎలాంటి పనులు చేస్తున్నారని గమనిస్తున్నామన్నారు.మంచి ప్రవర్తన కలిగి ఉంటే ఎలాంటి షైరవిలు లేకుండా క్షుణ్ణంగా పరిశీలన చేసి చట్టప్రకారం షీట్స్ శ్రీఎత్తి వేస్తామన్నారు.అలవాటుగా నేరాలకు,అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే చట్టపరంగా కటిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కేసుల్లో పోలీసు దర్యాప్తులో వేగం, నాణ్యత పెరిగినది పక్కా ఆధారాలతో కోర్టులకు పంపిస్తామన్నారు.చట్టాన్ని ఉల్లంఘించి వ్యక్తులపై భౌతిక దాడులకు పాల్పడవద్దని కోరారు. కేసుల్లో త్వరితగతిన శిక్షలు అమలౌతున్నాయన్నారు. గరిడేపల్లి,మెళ్లచెరువు,మునగాల,మోతె పోలీస్ స్టేషన్ల నందు నమోదైన హత్య కేసుల్లో జీవిత ఖైదీ శిక్షలు పడ్డాయని గుర్తుచేశారు.ఈ కార్యక్రమంలో సూర్యాపేట డివిజన్ డిఎస్పీ ప్రసన్న కుమార్,పట్టణ ఇన్స్పెక్టర్ వెంకటయ్య,ఎస్ఐలు ఏడుకొండలు,సాయిరాం,శివతేజ, సిబ్బంది పాల్గొన్నారు.



## ఎంసెట్‌లో సత్తా చాటిన బాబు క్యాంప్ విద్యార్థి

**-రాష్ట్ర స్థాయిలో 340వ ర్యాంకు సాధించిన ఈలందండి కౌశిక్ చరణ్**

**తెహల్కా, మే 19:**



కొత్తగూడెం బాబు క్యాంప్ కు చెందిన ఈలందండి కౌశిక్ చరణ్ ఎంసెట్ పరీక్షలో అద్భుత ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయిలో 340వ ర్యాంకు సాధించాడు. 103.72 నార్మలైజ్డ్ మార్కులు సాధించి జిల్లాకు గర్వ కారణంగా నిలిచాడు. కౌశిక్ చరణ్ తండ్రి ఈలందండి సదా మోహన్, తల్లి శారద. పరీక్షలో గణితంలో 54.76 మార్కులు, ఫిజిక్స్‌లో 26.58 మార్కులు, కెమిస్ట్రీలో 22.37 మార్కులు సాధించి తన ప్రతిభను చాటుకున్నాడు. కుమారుడు సాధించిన విజయంపై కుటుంబ సభ్యులు ఆనందం వ్యక్తం చేశారు. కృషి, పట్టుదలతో చదివి ఈ విజయాన్ని సాధించాడని ఉపాధ్యాయులు తెలిపారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు, స్నేహితులు, బంధువులు కౌశిక్ చరణ్‌ను అభినందిస్తూ భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

## ఉచిత శిక్షణ, ఉపాధి అవకాశాలు

**-జీఎంఆర్ వరలక్ష్మీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో శిక్షణ**
**-దరఖాస్తులకు ఆహ్వానం**
**-అందించే కోర్సులు.. అర్హతలు**

**తెహల్కా, మే 19:**

ఫ్రంట్ ఆఫీస్ అసోసియేట్ (మహిళలకు)
కోర్సు వ్యవధి - 90 రోజులు అర్హత: 10వ తరగతి, టైలరింగ్ (మహిళలకు మాత్రమే) కోర్సు వ్యవధి - 60 రోజులు, అర్హత: 5 వ తరగతి హోం హెల్త్ ఎయిడ్ (మహిళలకు మాత్రమే) కోర్సు వ్యవధి - 90 రోజులు, అర్హత: 10 వ తరగతి

**-ఉచిత శిక్షణ.. భోజన వసతి**

ఉత్తమ శిక్షణ, కంప్యూటర్ శిక్షణ తరగతలు, అధునాతన తరగతి గదులు, యోగా, వ్యక్తిత్వ వికాస తరగతులు, ఉచిత భోజన వసతి సౌకర్యం అందుబాటులో ఉంది.అలాగే వారాంత, పక్షాంత, మాసాంతర పరీక్షలు నిర్వహిస్తారు. స్పోకెన్ ఇంగ్లీష్ తరగతులు బోధిస్తారు.ప్రతి 3 నెలలకు ఒక బ్యాచ్ ప్రారంభమవుతుంది.శిక్షణ పొందాలనుకునేవారు 19 ఏండ్ల నుంచి 30 ఏండ్ల లోపు వయసు వరకు ఉండాలి.

**-ఇవీ కావాల్సిన ధృవీకరణ పత్రాలు**

ఆధార్ కార్డు, పాస్ పోర్ట్ సైజ్ ఫోటోలు 3, విద్యార్హత ధృవీకరణ పత్రాలు, బ్యాంకు పాస్ బుక్ జిరాక్స్, రేషన్ కార్డు, కులధృవీకరణ పత్రం సమర్పించాలి.అడ్రస్, కోనరావుపేట మండలం నాగారంలో ట్రైనింగ్ ఇచ్చే కేంద్రం ఉంది. మిగతా వివరాలకు సంప్రదించాల్సిన నెంబర్లు 9848685428, 9491566790.

## పదిలో ప్రతిభ చూపిన విద్యార్థులకు సన్మాన కార్యక్రమం

**తెహల్కా, మే 19:**



అలయన్స్ క్లబ్ ఇల్లంతకుంట ఆధ్వర్యంలో బుధవారం, తేదీ 20.05.2026న మండల కేంద్రంలోని జలపతి రెడ్డి ఫంక్షన్ హాల్‌లో పదో తరగతి టాపర్ల సన్మాన కార్యక్రమం నిర్వహించనున్నట్లు క్లబ్ అధ్యక్షుడు బండారి నర్సయ్య తెలిపారు.మండలంలోని అన్ని పాఠశాలల్లో పదో తరగతిలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థినీ, విద్యార్థులను ఈ కార్యక్రమంలో ఘనంగా సన్మానించనున్నట్లు ఆయన పేర్కొన్నారు. మండలంలోని టాపర్లందరూ బుధవారం సాయంత్రం 7 గంటలకు హాజరుకావాలని కోరారు. ఈ సన్మాన కార్యక్రమానికి అలయన్స్ ఇంటర్నేషనల్ మెంబర్, అలయన్స్ ట్రస్టు చైర్మన్ డా. ఎలగందుల శ్రీనివాస్, అలయన్స్ జిల్లా గవర్నర్ కున్నెర్ల మహేష్ ముఖ్య అతిథులుగా హాజరై విద్యార్థులను సన్మానిస్తారని తెలిపారు. విద్యార్థులు, తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఒక ప్రకటనలో తెలిపారు.

## వృద్ధురాలికి చేయూత

**-మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్**

**( వేస్తం): మే 19**



భీంగల్ వాస్తవ్యురాలు జంబుక రాజలింగు 55 సంవత్సరాలు రాజన్న రాజన్న ఆలయానికి వచ్చి అక్కడ ఏడుస్తూ కూర్చున్న ఆమెను హోంగార్డు పద్మ గమనించి ఆవిడ వద్ద నుండి వివరాలు తీసుకుని జంబుక రాజలింగు అనే ఆవిడను వృద్ధాశ్రమానికి పంపించాలి అని మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్ వారికి సమాచారం అందించ డంతో ఆవిడను వేములవాడ పట్టణ పోలీసు స్టేషనుకు తీసుకెళ్లి వారి అనుమతితో ఓబులాపురం లోని అమ్మ అనాధ శరణాలయనికి పంపించడం జరిగిందని ట్రస్టు నిర్వాహకులు మధు మహేష్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వేములవాడ పట్టణ సబ్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ హోం గార్డు పద్మ పాల్గొన్నారు.

# స్వచ్ఛ భారత్ మిషన్--అర్బన్ 2.0 జాతీయ సమీక్ష సమావేశానికి హాజరైన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు







**తెహల్కా, న్యూఢిల్లీ:**

దేశవ్యాప్తంగా పట్టణ పరిశుభ్రత, పారిశుద్ధ్యం, ఘన వ్యర్థాల నిర్వహణ వ్యవస్థలను మరింత బలోపేతం చేసే లక్ష్యంతో న్యూఢిల్లీలోని విజ్ఞాన్ భవన్‌లో మంగళవారం కేంద్ర గృహనిర్మాణ, పట్టణ వ్యవహారాల శాఖ మంత్రి శ్రీ మనోహర్ లాల్ ఖట్టర్ అధ్యక్షతన ప్రారంభమైన రెండు రోజుల "స్వచ్ఛ భారత్ మిషన్--అర్బన్ 2.0" జాతీయ సమీక్ష సమావేశానికి తెలంగాణ రాష్ట్రం తరపున ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు హాజరయ్యారు. మొదటి రోజు సమావేశంలో దేశంలోని పట్టణ ప్రాంతాల్లో పరిశుభ్రత, పారిశు ద్ధ్యం, ఘన వ్యర్థాల నిర్వహణ, ఇంటింటి చెత్త సేకరణ, వ్యర్థాల శాస్త్రీయ ప్రాసెసింగ్, పాత చెత్త కుప్పల తొలగింపు, వ్యర్థాల నుంచి విద్యుత్ ఉత్పత్తి, పీపీపీ విధానాలు, కొత్త ఘన వ్యర్థాల నిర్వహణ నిబంధనల అమలు వంటి అంశాలపై సమగ్రంగా సమీక్షించారు. రాష్ట్రాలు, నగరాలు అమలు చేస్తున్న అనుభవాలు, ఉత్తమ విధానాలను పరస్పరం పంచుకోవడంపై కూడా సమావేశంలో విస్తృతంగా చర్చించారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్రంలో అమలవుతున్న శాస్త్రీయ వ్యర్థాల నిర్వహణ విధానాలు, సుస్థిర పట్టణాభివృద్ధి చర్యలు, స్వచ్ఛత కార్యక్రమాలు, సర్క్యులర్ ఎకానమీ దిశగా చేపడుతున్న కార్యక్రమాలను ఉప ముఖ్యమంత్రి సమావేశంలో వివరించారు. ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ ప్రభుత్వం ప్రకటించిన తెలంగాణ విజన్--2047 లక్ష్యాలకు అనుగుణంగా రాష్ట్రాన్ని భవిష్యత్ అవసరాలకు సరిపోయే విధంగా, సుస్థిరంగా, సమగ్రంగా, పర్యావరణహితంగా అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తోందని ఉప ముఖ్యమంత్రి తెలిపారు. రాష్ట్ర అభివృద్ధి దిశగా ప్రభుత్వం క్యూర్ , ప్యూర్ , రేర్ అభివృద్ధి విధానాన్ని అనుసరిస్తోందని, ఇందులో కోర్ అర్బన్ రీజియన్, పెరి అర్బన్ రీజియన్, రూరల్ అగ్రికల్చరల్ రీజియన్‌ల సమతుల్య అభివృద్ధికి ప్రాధాన్యం ఇస్తున్నట్లు వివరించారు. ఘన వ్యర్థాల నిర్వహణ అనేది ఇకపై కేవలం చెత్త సేకరణకు పరిమితం కాదని, అది వాతావరణ మార్పులకు ప్రతిస్పందన, పర్యావరణ సుస్థిరత, సర్క్యులర్ ఎకానమీ, ఉపాధి కల్పన, ఆర్థిక ఉత్పాదకతలతో నేరుగా అనుసంధానమై ఉందని ఉప ముఖ్యమంత్రి పేర్కొన్నారు. ఇటీవల కేంద్ర ప్రభుత్వం అమలులోకి తీసుకు వచ్చిన ఘన వ్యర్థాల నిర్వహణ నిబంధనలు--2026 దేశంలో వ్యర్థాల నిర్వహణ వ్యవస్థలో కీలక మార్పుకు దారితీస్తున్నాయని తెలిపారు. కొత్త నిబంధనలు సంప్రదాయ చెత్త సేకరణ, డంపింగ్ విధానాలకే పరిమితం కాకుండా, 4-వే సోర్స్ సెగ్రిగేషన్, వికేంద్రీకృత వ్యర్థాల ప్రాసెసింగ్, పాత డంప్‌యార్డుల శాస్త్రీయ శుద్ధి, వ్యర్థాల నుంచి విద్యుత్ ఉత్పత్తి, సాంకేతిక ఆధారిత పర్యవేక్షణ, సర్క్యులర్ ఎకానమీ, వార్డు స్థాయి బాధ్యత, ప్రజల భాగస్వామ్యం వంటి అంశాలకు ప్రాధాన్యం ఇస్తున్నాయని ఉప ముఖ్యమంత్రి తెలిపారు. తెలంగాణ రాష్ట్రం ఈ దిశగా నిబంధనలు అమలులోకి రాకముందే పలు చర్యలు ప్రారంభించిందని వివరించారు. రాష్ట్రంలోని కోర్ అర్బన్ ప్రాంతాల్లో దాదాపు 9,596 ఎలక్ట్రిక్ స్వచ్ఛ ఆటో టిప్పర్లను ప్రవేశపెట్టే ప్రక్రియను తెలంగాణ ప్రభుత్వం చేపడుతోందని ఉప ముఖ్యమంత్రి తెలిపారు. ఈ ఎలక్ట్రిక్ వాహనాల ద్వారా మున్సిపల్ కార్యకలాపాల్లో కార్బన్ ఉద్గారాలు తగ్గడంతో పాటు, శుభ్రమైన రవాణా విధానానికి మార్గం సుగమం అవుతుందని అన్నారు. వీటిని 4-వే సోర్స్ సెగ్రిగేషన్‌కు అనుగుణంగా విభజిత చెత్త నిల్వ స్థలాలతో రూపొందిస్తున్నట్లు తెలిపారు. క్యూఆర్ కోడ్ ఆధారిత పర్యవేక్షణ ద్వారా ఇంటింటి చెత్త సేకరణను మరింత సమర్థవంతంగా అమలు చేయనున్నట్లు చెప్పారు. తెలంగాణ ప్రభుత్వం వికేంద్రీకృత, పంపిణీ ఆధారిత వ్యర్థాల ప్రాసెసింగ్ వ్యవస్థలకు ప్రాధాన్యం ఇస్తోందని ఉప ముఖ్యమంత్రి పేర్కొన్నారు. తడి చెత్తను ఉత్పత్తి అయిన ప్రాంతాల సమీపంలోనే ప్రాసెస్ చేయడం, పొడి చెత్తను శాస్త్రీయంగా వేరు చేసి రీసైక్లింగ్ మరియు సర్క్యులర్ ఎకానమీ వ్యవస్థల్లోకి తీసుకురావడం, ల్యాండ్‌ఫిల్ ప్రాంతాలకు కనిష్ట వ్యర్థాలు మాత్రమే చేరేలా చేయడం ప్రభుత్వ విధానమని వివరించారు. తడి చెత్తను నగరాల్లో దూర ప్రాంతాలకు తరలించడం వ్యయభారంతో కూడుకున్నదిగా ఉండటమే కాకుండా, పర్యావరణ పరిరక్షణ దృష్ట్యా కూడా సుస్థిర విధానం కాదని ఉప ముఖ్యమంత్రి తెలిపారు.అందుకే వికేంద్రీకృత తడి చెత్త ప్రాసెసింగ్ కేంద్రాల ద్వారా స్థానిక స్థాయిలోనే వ్యర్థాలను శాస్త్రీయంగా నిర్వహించేందుకు చర్యలు చేపడుతున్నట్లు చెప్పారు. దీని వల్ల వ్యర్థాల నుంచి విద్యుత్ ఉత్పత్తి చేసే ప్లాంట్లకు వెళ్లే ఆర్డీఎఫ్ (రిఫ్యూజ్ -డెరివెడ్ ఫ్యూయల్ ) నాణ్యత కూడా మెరుగుపడుతుందని వివరించారు. పాత డంప్‌యార్డుల శాస్త్రీయ శుద్ధి తెలంగాణ ప్రభుత్వం ప్రత్యేకంగా దృష్టి సారించిన అంశమని ఉప ముఖ్యమంత్రి తెలిపారు. హైదరాబాద్‌లోని జవహర్‌నగర్ డంప్ యార్డ్ విషయంలో ఐఐటీ బాంబే సాంకేతిక సహకారం, సలహా సేవలను పొందుతున్నట్లు ఉప ముఖ్యమంత్రి తెలిపారు. దీని లక్ష్యం మొక్కుబడి చర్యలకే పరిమితం కాకుండా, దీర్ఘకాలిక పర్యావరణ నిర్వహణ వ్యూహాన్ని రూపొందించడం, నిరంతర పర్యవేక్షణ వ్యవస్థను ఏర్పాటు చేయడమని పేర్కొన్నారు. అలాగే ఆటోనగర్ డంప్ సైట్‌లో సుమారు 40 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న 22 లక్షల మెట్రిక్ టన్నుల వ్యర్థాలను బయోమైనింగ్ ద్వారా ప్రాసెస్ చేస్తున్నట్లు తెలిపారు. ఇప్పటివరకు దాదాపు 30 శాతం వ్యర్థాలు ప్రాసెస్ అయ్యాయని వివరించారు. స్వాధీనం చేసుకున్న భూమిని మళ్లీ డంపింగ్ కోసం కాకుండా, భవిష్యత్తులో పార్కులు, క్రీడా సదుపాయాలు, ప్రజా వినియోగ మౌలిక సదుపాయాలుగా అభివృద్ధి చేసే దిశగా ప్రభుత్వం ఆలోచిస్తోందని తెలిపారు. "డంప్ యార్డులను అభివృద్ధి కేంద్రాలుగా మార్చడమే తెలంగాణ ప్రభుత్వ లక్ష్యం" అని ఉప ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. 99 రోజుల ప్రజాపాలన--ప్రగతి ప్రణాళిక కింద పట్టణ స్థానిక సంస్థలు, జిల్లా యంత్రాంగాలు రాష్ట్రవ్యాప్తంగా విస్తృత స్థాయిలో పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపట్టాయని ఉప ముఖ్యమంత్రి తెలిపారు. గార్బేజ్ వల్నరబుల్ పాయింట్ల తొలగింపు, రెండు వార్డుల్లో స్వచ్ఛ ఆటోలకు ~= ఆధారిత పర్యవేక్షణ పైలట్ ప్రాజెక్టు, 1000.72 మెట్రిక్ టన్నుల నిర్మాణ మరియు కూల్చివేత వ్యర్థాల తొలగింపు, ప్రజా ప్రదేశాల్లో ప్రత్యేక పారిశుద్ధ్య డ్రైవ్‌లు, పాత చెత్త తొలగింపు, నగరవ్యాప్తంగా ఈ-వేస్ట్ సేకరణ కార్యక్రమాలు చేపట్టినట్లు వివరించారు. ఈ కార్యక్రమాలు విడివిడిగా చేపట్టిన పారిశుద్ధ్య చర్యలు కాదని, తెలంగాణ విజన్--2047కు అనుగుణంగా పట్టణాల సమ్మిళిత అభివృద్ధికి దోహదపడే సమగ్ర కార్యాచరణలో భాగమని ఉప ముఖ్యమంత్రి తెలిపారు. జపాన్ దేశంలో ని కిటాక్యుషు నగర అభివృద్ధి మోడల్ ఆధారంగా బందరావిర్యాల, సిద్ధాపూర్ ప్రాంతాల్లో ప్రతిపాదించిన ఎకో టౌన్ తెలంగాణ సర్క్యులర్ ప్రయాణంలో ముఖ్యమైన ముందడుగని ఆయన పేర్కొన్నారు. 2047 నాటికి భారత్‌ను 30--35 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దాలన్న కేంద్ర ప్రభుత్వ లక్ష్య సాధనలో, తెలంగాణ రాష్ట్రం తన 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థ లక్ష్యంతో కీలక పాత్ర పోషించేందుకు సిద్ధంగా ఉందని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క పేర్కొన్నారు. స్వచ్ఛ సర్వేక్షణ్ సహా జాతీయ పరిశుభ్రత, పట్టణ పారిశు ద్ధ్య ర్యాంకింగ్స్‌లో తెలంగాణ రాష్ట్రం నిరంతరం మెరుగైన ప్రదర్శన కనబరుస్తోందని, ఇది పౌరులు, పారిశుద్ధ్య కార్మికులు, స్థానిక సంస్థలు, ప్రభుత్వం కలిసి చేస్తున్న కృషికి నిదర్శనమని తెలిపారు. పరిశుభ్రత అనేది కేవలం నగరాల రూపురేఖలకు సంబంధించిన విషయం మాత్రమే కాదని, అది ప్రజారోగ్యం, మానవ గౌరవం, జీవన ప్రమాణాలతో ముడిపడి ఉందని ఉప ముఖ్యమంత్రి అన్నారు. మహాత్మా గాంధీ భావజాలానికి అనుగుణంగా స్వచ్ఛతను ప్రజా జీవితంలో కీలక విలువగా భావిస్తూ తెలంగాణ ప్రభుత్వం ముందుకు సాగుతోందని పేర్కొన్నారు. ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ, "వార్ ఆన్ వేస్ట్ -- వేస్ట్ టు వెల్త్" దృక్పథంతో వ్యర్థాల నిర్వహణను పారిశుద్ధ్య కార్యక్రమంగా మాత్రమే కాకుండా, ఆర్థిక విలువ సృష్టించే ఉద్యమంగా ముందుకు తీసుకెళ్లాల్సిన అవసరం ఉందన్నారు. చెత్తను మూలం వద్దే వేరు చేసి, శాస్త్రీయంగా ప్రాసెస్ చేస్తే అది సంపదగా మారుతుందని తెలిపారు. పరిశుభ్రత ప్రజల జీవనశైలిలో భాగం కావాలంటే చిన్ననాటి నుంచే విద్యార్థుల్లో అవగాహన పెంపొందించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. జపాన్ తరహాలో మొదటి తరగతి నుంచే పాఠశాలల్లో పరిశుభ్రత, వ్యర్థాల వేర్పాటు, పర్యావరణ బాధ్యత వంటి అంశాలను ఆచరణాత్మకంగా బోధించే అంశాన్ని అన్ని రాష్ట్రాలు పరిశీలించాలని ఆయన సూచించారు. వ్యర్థాల నుంచి విద్యుత్, రీసైక్లింగ్, సర్క్యులర్ ఎకానమీ ప్రాజెక్టుల అమలుకు రాష్ట్రాలకు కేంద్రం తగిన ఆర్థిక సహకారం అందించాలని ఉప ముఖ్యమంత్రి కోరారు. ముఖ్యంగా ఈ రంగంలో ఆధునిక మౌలిక సదుపాయాలు, శాస్త్రీయ ప్రాసెసింగ్ యూనిట్లు ఏర్పాటు చేసేందుకు వయబిలిటీ గ్యాప్ ఫండింగ్ అందించే అంశాన్ని సానుకూలంగా పరిశీలించాలని అన్నారు. ప్రజలు, స్థానిక సంస్థలు, పారిశుద్ధ్య కార్మికులు, పరిశ్రమ భాగస్వాములు, వివిధ సంస్థల సహకారంతో తెలంగాణ సుస్థిర పట్టణ నిర్వహణ, శాస్త్రీయ వ్యర్థాల నిర్వహణ, సర్క్యులర్ ఎకానమీ అభివృద్ధిలో దేశానికి ఆదర్శంగా నిలుస్తుందని ఉప ముఖ్యమంత్రి శ్రీ భట్టి విక్రమార్క మల్లు విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో కేంద్ర గృహనిర్మాణ, పట్టణ వ్యవహారాల శాఖ మంత్రి మనోహర్ లాల్ ఖట్టర్, కేంద్ర గృహనిర్మాణ, పట్టణ వ్యవహారాల శాఖ సహాయ మంత్రి తోఖన్ సాహు, కేంద్ర గృహనిర్మాణ, పట్టణ వ్యవహారాల శాఖ కార్యదర్శి శ్రీనివాస్ కటికితల,స్వచ్ఛ భారత్ మిషన్ డైరెక్టర్ రూపా మిశ్రా లతో సహా సంబంధిత కేంద్ర ప్రభుత్వ అధికారులు, తెలంగాణ రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేశ్ రంజన్, ముఖ్యమంత్రి కార్యదర్శి మానిక్ రాజ్, గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ శ్రీ ఆర్వీ కర్ణన్‌తో పాటు వివిధ రాష్ట్రాల పట్టణాభివృద్ధి శాఖ మంత్రులు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# క్రీడలు

## ఐపీఎల్‌లో ధోనీ కథ ముగిసిందా- రైనా, స్టీఫెన్ ఫ్లెమింగ్ ఏమన్నారంటే



చెన్నై: ఐపీఎల్‌లో ఇక ధోనీ ఆడేది డౌట్‌గా ఉంది. ఈ సీజన్‌లో ఇప్పటి వరకు అతను ఒక్క మ్యాచ్ కూడా ఆడలేదు. ఇక చెన్నై జట్టు మాజీ ప్లేయర్ సురేశ్ రైనా, కోచ్ స్టీఫెన్ ఫ్లెమింగ్ వెల్లడించిన విషయాలు.. ధోనీ ఫ్యూచర్‌పై అనుమానాలు రేపుతున్నాయి. మహేంద్ర సింగ్ ధోనీ ఈ సారి ఐపీఎల్ సీజన్‌లో ఒక్క మ్యాచ్ కూడా ఆడలేదు. చెన్నై సూపర్ కింగ్స్ ప్లేయర్.. చెపాక్‌లో హైదరాబాద్‌తో మ్యాచ్ జరిగిన సమయంలో స్టేడియంలో ఆటగాళ్లతో కలిసి తిరిగాడు. చివరిసారి అతను జట్టుకు ఆడుతాడేమో అన్న అనుమానాలు తొలుత వ్యక్తం అయ్యాయి. కానీ ధోనీ ఓ ప్లేయర్‌గా గ్రౌండ్‌లోకి దిగలేదు. గాయం కారణంగా అతను ఈసారి టోర్నీలోని అన్ని మ్యాచ్‌లకు దూరం అయ్యాడు. చెన్నై జట్టుకు ఇంకా ఒక్కటే మ్యాచ్ ఉంది. ప్లే ఆఫ్స్‌లో ఎంట్రీ కోసం కచ్చితంగా ఆ మ్యాచ్‌ను గెలవాల్సి ఉంటుంది. గెలిచినా.. ప్లే ఆఫ్స్ బెర్త్ దక్కడం సులువుగా లేదు. అయితే ధోనీ ఇక ఐపీఎల్ ప్లేయర్‌గా తన పాత్రను ముగించేసినట్లుగా తెలుస్తోంది. గతంలో ధోనీతో కలిసి ఆడిన కామెంటేటర్ సురేశ్ రైనా, చెన్నై కోచ్ స్టీఫెన్ ఫ్లెమింగ్ కీలక అభిప్రాయాలను వ్యక్తం చేశారు. ధోనీతో మాట్లాడిన వివరాలను సురేశ్ రైనా ఇటీవల వెల్లడించాడు. రైనా చెప్పిన విషయం వింటే ధోనీ అభిమానులు గుండె పగలడం ఖాయమే అవుతుంది. ఎలాగో 2026 సీజన్‌లో మ్యాచ్‌లు ఆడలేదు కాబట్టి, ఈ సీజన్ లెక్కలోకి రాదు అని, వచ్చే ఏడాది అయినా ఐపీఎల్ ఆడాలని ధోనీని కోరినట్లు రైనా చెప్పాడు. అయితే శరీరం సహకరించడం లేదని, కొంత బలం తగ్గినట్లు ధోనీ తనకు జవాబు ఇచ్చాడని రైనా తెలిపాడు. ధోనీ తన రిటైర్మెంట్‌పై వ్యక్తిగత నిర్ణయం తీసుకునే అవకాశాలు ఉన్నట్లు రైనా చెప్పాడు. శరీరం సహకరించడం లేదని ధోనీ చెప్పడం వల్ల అతను వచ్చే సీజన్‌లో ఆడేది అనుమానంగా ఉన్నట్లు భావిస్తున్నారు. ఇక సోమవారం హైదరాబాద్‌తో మ్యాచ్ తర్వాత మీడియా సమావేశంలో కోచ్ స్టీఫెన్ ఫ్లెమింగ్ మాట్లాడారు. ధోనీ భవిష్యత్తు గురించి ఆయన ఓ కామెంట్ చేశారు. ధోనీ భవిష్యత్తుపై మేనేజ్మెంట్ నిర్ణయం తీసుకుంటుందన్నారు. ధోనీ గురించి విస్తృతంగా చర్చ జరుగుతుందన్న విషయం తెలుసు అని, కానీ యువ ఆటగాళ్లకు అతని అనుభవం అవసరం అవుతుందని, ఈసారి అతను ఆడలేదు కానీ, జట్టుపై ధోనీ ప్రభావం ఎక్కువగా ఉంటుందని ఫ్లెమింగ్ తెలిపారు. జట్టులో ఎన్నో మంచి మార్పులు జరిగాయని, కొత్త ఆటగాళ్లను ప్రవేశపెట్టామని, కానీ ఫలితాల ఆధారంగానే అందర్నీ అంచనా వేస్తున్నారని, అది సరైంది కాదు అని, ధోనీ అంశంలో మేనేజ్మెంట్ నిర్ణయమే ఫైనల్ అని ఫ్లెమింగ్ చెప్పారు.

## చెన్నైకి చెక్.. ప్లేఆఫ్స్‌కు రైజర్స్

### చెన్నైకి చెక్.. ప్లేఆఫ్స్‌కు రైజర్స్
### 5 వికెట్ల తేడాతో గెలిచిన హైదరాబాద్
### రాణించిన ఇషాన్, క్లాసెన్, కమిన్స్



చెన్నై: విజిల్స్ మోత మోగుతూ.. పసుపు సముద్రాన్ని తలపించిన చెపాక్ స్టేడియంలో ఆతిథ్య చెన్నై సూపర్ కింగ్స్‌కు చెక్ పెట్టిన సన్‌రైజర్స్ హైదరాబాద్ ప్లేఆఫ్స్‌కు దూసుకెళ్లింది. విజిల్స్ మోత మోగుతూ.. పసుపు సముద్రాన్ని తలపించిన చెపాక్ స్టేడియంలో ఆతిథ్య చెన్నై సూపర్ కింగ్స్‌కు చెక్ పెట్టిన సన్‌రైజర్స్ హైదరాబాద్ ప్లేఆఫ్స్‌కు దూసుకెళ్లింది. బంతితో కెప్టెన్ కమిన్స్ (3/28), బ్యాటుతో ఇషాన్ కిషన్ (47 బంతుల్లో 7 ఫోర్లు, 3 సిక్సర్లతో 70) చెలరేగడంతో సోమవారం జరిగిన మ్యాచ్‌లో రైజర్స్ 5 వికెట్ల తేడాతో సీఎస్కేను ఓడించింది. 8 విజయాలు 16 పాయింట్లతో ప్లేఆఫ్స్ బెర్తు సొంతం చేసుకున్న ఆరెంజ్ ఆర్మీ..తనతో పాటు గుజరాత్ టైటాన్స్ బెర్తు కూడా ఖాయం చేసింది. ఏడో ఓటమితో చెన్నై దాదాపు ఎలిమినేట్ అయింది. సీఎస్కే ఇచ్చిన 181 పరుగుల లక్ష్యాన్ని హైదరాబాద్ 19 ఓవర్లలో 5 వికెట్లు కోల్పోయి ఛేదించింది. హెన్రిచ్ క్లాసెన్ (26 బంతుల్లో 6 ఫోర్లు, 2 సిక్సర్లతో 47) కూడా రాణించాడు. తొలుత టాస్ గెలిచి బ్యాటింగ్‌కు దిగిన సీఎస్కే నిర్ణీత 20 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 180 పరుగులు చేసింది. డెవాల్డ్ బ్రెవిస్ (27 బంతుల్లో 2 ఫోర్లు, 4 సిక్సర్లతో 44), కార్తీక్ శర్మ (19 బంతుల్లో 3 ఫోర్లు, 2 సిక్సర్లతో 32) రాణించారు. కమిన్స్ మూడు, సాకిబ్ హుస్సేన్ (2/34) రెండు వికెట్లు తీశారు. ఇషాన్ ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు సొంతం చేసుకున్నాడు. కమిన్స్ దెబ్బ.. ఆదుకున్న బ్రెవిస్ స‌న్‌రైజర్స్ కెప్టెన్ కమిన్స్ అద్భుతమైన పేస్, లెంగ్త్‌తో కీలక సమయాల్లో వికెట్లు తీసినా.. బ్యాటర్ల సమష్టి కృషితో సీఎస్కే మంచి స్కోరే చేసింది. ఓపెనర్ సంజూ శాంసన్ (27) చెన్నైకి మెరుపు లాంటి ఆరంభాన్ని ఇచ్చాడు. నితీశ్‌రెడ్డి వేసిన తొలి ఓవర్లోనే సిక్స్, రెండు ఫోర్లు, ఆపై ప్రఫుల్ హింగే బౌలింగ్‌లో హ్యాట్రిక్ ఫోర్లతో చెపాక్ స్టేడియాన్ని హోరెత్తించాడు. అయితే, మూడో ఓవర్లోనే రంగంలోకి దిగిన కమిన్స్.. బుల్లెట్ లాంటి బంతితో శాంసన్‌ను ఔట్ చేసి రైజర్స్‌కు తొలి బ్రేక్ ఇచ్చాడు.యంగ్ బ్యాటర్ ఉర్విల్ పటేల్ (13) కమిన్స్ బౌలింగ్‌లోనే వరుసగా రెండు సిక్సర్లు బాదినప్పటికీ, సాకిబ్ వేసిన స్లో బాల్‌కు క్లీన్ బౌల్డ్ అయ్యాడు. కెప్టెన్ గైక్వాడ్ (21 బంతుల్లో 15) ఒక్క బౌండరీ కొట్టకపోయినా.. కార్తీక్ శర్మ ధాటిగా బ్యాటింగ్ చేశాడు. హింగే బౌలింగ్‌లో 4,6, కొట్టిన అతను గైక్వాడ్‌తో మూడో వికెట్‌కు 42 పరుగులు జోడించి ఇన్నింగ్స్‌ను నిలబెట్టాడు. కానీ, పదో ఓవర్లో మళ్లీ బౌలింగ్‌కు వచ్చిన కమిన్స్ ఈ కుర్రాడిని పెవిలియన్‌కు పంపాడు. ఆ వెంటనే గైక్వాడ్‌ను కూడా ఓ పవర్‌ఫుల్ బౌన్సర్‌తో ఔట్ చేయడంతో 100/4తో చెన్నై ఇబ్బందుల్లో పడింది. ఈ దశలో శివమ్ దూబే (26)తో కలిసి బ్రెవిస్ జట్టును ముందుకు తీసుకెళ్లే బాధ్యత తీసుకున్నాడు. నితీశ్‌ను టార్గెట్ చేసి 4, 4, 6 కొట్టిన అతను కమిన్స్ బౌలింగ్‌లో 6,4తో అలరించాడు.ఈషాన్ వేసిన 18వ ఓవర్లో మరో సిక్స్ కొట్టిన అతను వెంటనే క్లీన్‌బౌల్డ్ అవ్వడంతో ఐదో వికెట్‌కు 59 పరుగులు భాగస్వామ్యం ముగిసింది. చివరి రెండు ఓవర్లలో దూబే, ప్రశాంత్ వీర్ (11)ను కట్టడి చేసిన రైజర్స్ బౌలర్లు చెన్నై భారీ స్కోరును అడ్డుకున్నారు.స్పిన్నర్లు అకీల్, నూర్‌ను టార్గెట్ చేసి రెండేసి ఫోర్లు, సిక్సర్లతో ఎదురుదాడికి దిగాడు. అటువైపు ఇషాన్ కూడా క్రమం తప్పకుండా బౌండరీలు కొట్టడంతో మ్యాచ్ రైజర్స్ వైపు మొగ్గింది. అర్ధ శతకం ముంగిట నూర్ వేసిన 15వ ఓవర్లో శాంసన్ మెరుపు స్టంపింగ్‌కు క్లాసెన్ పెవిలియన్ చేరడంతో మూడో వికెట్‌కు 75 పరుగుల భాగస్వామ్యం ముగిసింది. దాంతో సీఎస్కే మళ్లీ రేసులోకి వచ్చేలా కనిపించింది. కానీ, కిషన్ అస్సలు తగ్గలేదు. 37 బంతుల్లో అర్ధ శతకం పూర్తి చేసుకున్న అతను.. నితీశ్ రెడ్డి (11) తోడుగా లక్ష్యాన్ని కరిగించాడు. 18 బంతుల్లో రైజర్స్‌కు 28 పరుగులు అవసరమైన దశలో 18 ఓవర్లో నితీశ్‌ను ఔట్ చేసిన ముకేశ్ చెన్నై శిబిరంలో ఆశలు రేపాడు.కానీ, ఆ జట్టుకు ఎలాంటి చాన్స్ ఇవ్వని ఇషాన్ అదే ఓవర్లో 4,6తో రైజర్స్ విజయం ఖాయం చేశాడు. ఆపై కాంబోజ్ బౌలింగ్‌లో ఇషాన్ ఔటైనా సలీల్ (10 నాటౌట్), స్మరన్ (5 నాటౌట్) లాంఛనం పూర్తి చేశారు.

# బిజినెస్

## ఖర్చులు తగ్గించుకోండి

### - బ్యాంకులు, బీమా సంస్థలకు కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ సూచన




న్యూఢిల్లీ, మే 18: పొదుపు చర్యల్లో భాగంగా విదేశీ పర్యటనలను రద్దు చేసుకోవడంతోపాటు విద్యుత్ వాహనాలను వినియోగించుకోవాలని ప్రభుత్వరంగ బ్యాంకులు, బీమా, ఆర్థిక సేవల సంస్థ ప్రతినిధులకు కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ సూచించింది. ప్రధాని మోదీ సూచనలకు అనుగుణంగా పొదుపు చర్యలకు శ్రీకారం చుట్టాలని, ముఖ్యంగా విదేశీ పర్యటనలను రద్దు చేసుకోవడంతోపాటు దేశీయంగా తమ ప్రయాణాల్లో విద్యుత్ వాహనాలకు మొగ్గుచూపాలని జారీ చేసిన సర్క్యులర్‌లో సూచించింది.పొదుపు చర్యల్లో భాగంగా విదేశీ పర్యటనలను రద్దు చేసుకోవడంతోపాటు విద్యుత్ వాహనాలను వినియోగించుకోవాలని ప్రభుత్వరంగ బ్యాంకులు, బీమా, ఆర్థిక సేవల సంస్థ ప్రతినిధులకు కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ సూచించింది. ప్రభుత్వరంగ బ్యాంకుల అధిపతులతోపాటు ప్రాంతీయ గ్రామీణ బ్యాంకులు, ప్రభుత్వ బీమా సంస్థలు, ఆర్థికసేవల ఇనిస్టిట్యూషన్లు తమ ఖర్చులను నియంత్రించుకోవడంతోపాటు ఈవీల వాడకాన్ని వెంటనే అమలులోకి తీసుకురావాలని ఆదేశించింది. విదేశాలకు వెళ్లాలనుకునే చైర్‌పర్సన్లు, ఎండీ, సీఈవో, డైరెక్టర్లు తమ పర్యటనలు వాయిదావేసుకొని, కేవలం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అటెండ్ కావాలని సూచించింది. అలాగే ప్రస్తుతం వినియోగిస్తున్న పెట్రోల్, డీజిల్ వాహనాల స్థానంలో ఈవీలకు ప్రాధాన్యతనివ్వాలని పేర్కొంది.

## ప్రభుత్వరంగ బ్యాంకులు, బీమా సంస్థలకు కేంద్రం కీలక ఆదేశాలు



ప్రభుత్వరంగ బ్యాంకులు , బీమా సంస్థలు, ఇతర ఆర్థిక సంస్థలకు కేంద్రం కీలక ఆదేశాలు జారీచేసింది. ఖర్చులను భారీగా తగ్గించుకోవాలని సోమవారం తన ఆదేశాల్లో పేర్కొన్నది. ఆర్థిక క్రమశిక్షణ, పొదుపు చర్యల్లో భాగంగా ప్రయాణాలపై తీవ్ర ఆంక్షలు విధించడంతోపాటు దశలవారీగా ఎలక్ట్రిక్ వాహనాలకు మారాలని స్పష్టంచేసింది. ప్రభుత్వరంగ బ్యాంకులు బీమా సంస్థలు ఇతర ఆర్థిక సంస్థలకు కేంద్రం కీలక ఆదేశాలు జారీచేసింది. ఖర్చులను భారీగా తగ్గించుకోవాలని సోమవారం తన ఆదేశాల్లో పేర్కొన్నది. ఆర్థిక క్రమశిక్షణ, పొదుపు చర్యల్లో భాగంగా ప్రయాణాలపై తీవ్ర ఆంక్షలు విధించడంతోపాటు దశలవారీగా ఎలక్ట్రిక్ వాహనాలకు మారాలని స్పష్టంచేసింది. ఈ కొత్త నిబంధనలు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, బ్యాంక్ ఆఫ్ బరోడా, లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా వంటి దిగ్గజ సంస్థలతోపాటు దేశవ్యాప్తంగా ఉన్న లక్షలాది మంది ఉద్యోగులకు వర్తించనున్నాయి. కేంద్ర ఆర్థిక సేవల విభాగం తాజా ఉత్తర్వులు జారీచేసింది. అత్యవసరమైతే తప్ప అన్ని రకాల సమావేశాలు, సమీక్షలు, సంప్రదింపులను వీడియో కాన్ఫరెన్స్ ద్వారానే నిర్వహించాలని కేంద్రం సూచించింది. సంస్థల చైర్మన్లు, మేనేజింగ్ డైరెక్టర్లు, చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ల (సీఈఓ) విదేశీ ప్రయాణాల్లో పరిమితి పాటించాలని తెలిపింది. సాధ్యమైనంత వరకు విదేశీ సమావేశాలకు వర్చువల్‌గానే హాజరుకావాలని పేర్కొన్నది. వీటితోపాటు ప్రధాన కార్యాలయాలు, బ్రాంచ్ ఆఫీసుల్లో ప్రస్తుతం అద్దెకు వాడుతున్న పెట్రోల్, డీజిల్ వాహనాల స్థానంలో వీలైనంత వరకు ఎలక్ట్రిక్ కార్లను ప్రవేశపెట్టాలని ఆదేశించింది. ప్రపంచవ్యాప్తంగా పెరుగుతున్న ఉద్రిక్తతలవల్ల ఏర్పడే ఆర్థిక ప్రభావాలను తట్టుకునేందుకు ఖర్చులను తగ్గించుకోవాలని, పొదుపు పాటించాలని ప్రధానమంత్రి మోదీ గతవారం పిలుపునిచ్చారు. పశ్చిమాసియాలో సుదీర్ఘకాలంగా సాగుతున్న ఉద్రిక్తతలవల్ల దేశ ఆర్థికవృద్ధి మందగించడం, ద్రవ్యోల్బణం పెరిగే ప్రమాదం ఉంది. ఇప్పటికే భారత కరెన్సీ రికార్డు స్థాయి కనిష్టానికి పడిపోయింది. ఈ నేపథ్యంలో ఆర్థిక భారాన్ని తగ్గించుకోవడానికి ఇప్పటికే పలు రాష్ట్రాలు తమ ఉద్యోగులకు వారానికి రెండు రోజులు 'వర్క్ ఫ్రమ్ హోమ్' సౌకర్యాన్ని కూడా కల్పించాయి.

## మహారాష్ట్రలో బైక్, ట్యాక్సీలు రద్దు




ముంబయి : మహారాష్ట్రలో చట్టవిరుద్ధంగా బైక్ ట్యాక్సీ సేవలను నిర్వహిస్తున్నారనే ఆరోపణలతో ఓలా, ఉబర్, ర్యాపిడో మొబైల్ యాప్‌లపై అక్కడి ప్రభుత్వం కఠిన చర్యలకు ఉపక్రమించింది. ఈ సంస్థలు మోటార్ వాహ నాల నిబంధనలను పాటించ కుండా.. ఎటువంటి చట్టబద్ధమైన అనుమతులు లేకుండా బైక్ రైడింగ్ సేవలను అందిస్తున్నాయని పేర్కొంటూ మహా రాష్ట్ర రవాణా శాఖ మంత్రి ప్రతాప్ సర్నాయక్ సైబర్ విభాగానికి లేఖ రాశారు. ఈ నేపథ్యంలో తమ యాప్ స్టోర్స్ నుండి ఈ మూడు యాప్స్‌ను వెంటనే తొలగించాలంటూ మహారాష్ట్ర స్టేట్ సైబర్ డిపార్ట్‌మెంట్ గూగుల్, యాపిల్ సంస్థలకు అధికారికంగా నోటీసులు జారీ చేయడంతో రాష్ట్రంలో క్యాబ్, రైడ్ సేవలు నిలిచిపోయే పరిస్థితి ఏర్పడింది. గతంలో కర్ణాటక ప్రభుత్వం కూడా మోటార్ వెహికల్ చట్టంలో బైక్ ట్యాక్సీల ప్రస్తావన లేదనే కార ణంతో హైకోర్టు ఆదేశాల మేరకు ఇలాగే సేవలను నిలిపి వేసింది. అయితే.. ఆ తర్వాత ఓలా, ఉబర్ సంస్థలు హైకోర్టు డివిజన్ బెంచ్ లో అప్పీల్ చేయడంతో న్యాయ స్థానం పాత తీర్పును పక్కన బెట్టింది. మోటార్ వాహనాల చట్టం ప్రకారం బైక్ ట్యాక్సీలను కూడా రవాణా వాహనాలుగా పరిగ ణించవచ్చని, అవసరమైన చట్టబద్ధమైన అనుమతులతో వీటిని నడుపుకో వచ్చని కర్ణాటక కోర్టు స్పష్టం చేసింది. ప్రస్తుతం మహారాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న ఈ ఆకస్మిక నిర్ణయంతో దీనిపై ఆధారపడిన రైడర్లు, స్థానిక ప్రయాణికులను తీవ్ర ఆందోళనకు గురిచేస్తోంది.

## కథను మలుపు తిప్పే సావిత్రిగా



ఓ బ్యాగ్ చుట్టూ తిరిగే కథాంశంతో రూపొందుతున్న యాక్షన్ థ్రిల్లర్ 'ది రెడ్ బ్యాగ్'. కబీర్‌సింగ్, ప్రసాద్ బెహరా, రాధ్య, మోనిక ప్రధాన పాత్రధారులు. రవికుమార్ సీరపు దర్శకుడు. హరికృష్ణ సోమిశెట్టి నిర్మాత. చిత్రీకరణ పూర్తి చేసుకున్న ఈ చిత్రం పోస్ట్ ప్రొడక్షన్ కార్యక్రమాలు జరుపుకుంటున్నది. ఓ బ్యాగ్ చుట్టూ తిరిగే కథాంశంతో రూపొందుతున్న యాక్షన్ థ్రిల్లర్ 'ది రెడ్ బ్యాగ్'. కబీర్‌సింగ్, ప్రసాద్ బెహరా, రాధ్య, మోనిక ప్రధాన పాత్రధారులు. రవికుమార్ సీరపు దర్శకుడు. హరికృష్ణ సోమిశెట్టి నిర్మాత. చిత్రీకరణ పూర్తి చేసుకున్న ఈ చిత్రం పోస్ట్ ప్రొడక్షన్ కార్యక్రమాలు జరుపుకుంటున్నది. ఇప్పటికే విడుదలైన ప్రచార చిత్రాలు సినిమాపై అంచనాలు పెంచాయి. తాజాగా ఈ సినిమాలో ప్రత్యేక పాత్ర పోషిస్తున్న రాశి పాత్రకు సంబంధించిన ఫస్ట్‌లుక్‌ని సోమవారం మేకర్స్ విడుదల చేశారు. ఇందులో ఆమె సావిత్రిగా పవర్‌ఫుల్ రోల్ పోషిస్తున్నదని, కథను మలుపు తిప్పే కీలకమైన పాత్ర ఇదని మేకర్స్ తెలిపారు. స్నేహాసింగ్, ఆకాంక్ష, ఈషాన్ శంకర్, అవినాష్ బదల్, భార్గవి ఇతర పాత్రలు పోషిస్తున్న ఈ చిత్రానికి రచన: విక్రమ్‌రాజా, కెమెరా: ప్రియేష్ గురుసామి, సంగీతం: శేఖర్ మోపురి.

## వినోద ప్రధానంగా 'సుధీర్ జోకర్'



సుడిగాలి సుధీర్ హీరోగా నటిస్తున్న తాజా చిత్రం 'సుధీర్ జోకర్'. పీఎస్ సునీల్ పుప్పాల దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని విజయ్ దొంకాడ, శ్రీధర్ మక్కువ నిర్మిస్తున్నారు. బిగ్‌బాస్ ఫేమ్ అయేషా కథానాయికగా పరిచయమవుతున్నది. సోమవారం సుడిగాలి సుధీర్ పుట్టినరోజు సందర్భంగా టైటిల్‌తో పాటు ఫస్ట్‌లుక్ పోస్టర్‌ను విడుదల చేశారు. సుడిగాలి సుధీర్ హీరోగా నటిస్తున్న తాజా చిత్రం 'సుధీర్ జోకర్'. పీఎస్ సునీల్ పుప్పాల దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని విజయ్ దొంకాడ, శ్రీధర్ మక్కువ నిర్మిస్తున్నారు. బిగ్‌బాస్ ఫేమ్ అయేషా కథానాయికగా పరిచయమవుతున్నది. సోమవారం సుడిగాలి సుధీర్ పుట్టినరోజు సందర్భంగా టైటిల్‌తో పాటు ఫస్ట్‌లుక్ పోస్టర్‌ను విడుదల చేశారు. ఇందులో సుడిగాలి సుధీర్ ప్లేయింగ్ కార్డ్స్‌ను పట్టుకొని కనిపిస్తున్నారు. ఇది మైండ్‌గేమ్ ప్రధానంగా సాగే వినోదాత్మక చిత్రమని, సుడిగాలి సుధీర్ పాత్ర నవ్యరీతిలో సాగుతుందని మేకర్స్ తెలిపారు. అభిరామి, మురళీశర్మ, అజయ్‌ఘోష్, రమేష్ ఇందిరా తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి కెమెరా: అహ్మద్ షరీఫ్, సంగీతం: లియోన్ జేమ్స్, ప్రొడక్షన్ డిజైనర్: విఠల్ కోసనం, రచన-దర్శకత్వం: పీఎస్ సునీల్ పుప్పాల.

# కాక్‌టెయిల్ -2 ఓ విభిన్నమైన ప్రేమకథ



కాక్‌టెయిల్ -2 ఓ విభిన్నమైన ప్రేమకథ రష్మిక మందన్న ప్రస్తుతం ముంబైలో బిజీబిజీగా ఉన్నారు. షాహిద్ కపూర్, కృతిసనన్‌లతో కలిసి ఆమె నటించిన 'కాక్‌టెయిల్ 2' చిత్రం జూన్ 19న విడుదల కానున్నది. ఈ సందర్భంగా ఈ సినిమా ప్రమోషన్స్‌లో బిజీగా గడుపుతున్నది రష్మిక మందన్న. రష్మిక మందన్న ప్రస్తుతం ముంబైలో బిజీబిజీగా ఉన్నారు. షాహిద్ కపూర్, కృతిసనన్‌లతో కలిసి ఆమె నటించిన 'కాక్‌టెయిల్ 2' చిత్రం జూన్ 19న విడుదల కానున్నది. ఈ సందర్భంగా ఈ సినిమా ప్రమోషన్స్‌లో బిజీగా గడుపుతున్నది రష్మిక మందన్న. తాజాగా ముంబైలో ఈ చిత్రబృందం ఓ మ్యూజికల్ ఈవెంట్‌ని నిర్వహించింది. ఈ సందర్భంగా రష్మిక మాట్లాడుతూ "కాక్‌టెయిల్ 2' ఊహలకు అందనంత గొప్పగా ఉంటుంది. ఇది చాలా భిన్నమైన సినిమా. ఈ డిఫరెంట్ ప్రేమకథను అందరూ ఎంజాయ్ చేస్తారు. కృతిసనన్ మామూలుగానే చాలా హాట్. ఈ సినిమాలో మరింత అందంగా కనిపిస్తుంది. షాహిద్‌తో మా ఇద్దరి కెమిస్ట్రీ ఓ రేంజ్‌లో ఉంటుంది. ట్రైలర్స్, టీజర్స్‌లో మీరు చూసింది చాలా తక్కువ. అసలు అప్‌డేట్స్ ముందున్నాయి. వాటికోసం మీతోపాటు నేనూ ఉత్సాహంగా ఎదురుచూస్తున్నా' అంటూ చెప్పుకొచ్చింది రష్మిక. ఇక 'కాక్‌టెయిల్ 2' సినిమా విషయానికొస్తే.. ఇదొక త్రిముఖ ప్రేమకథ అని తెలుస్తున్నది. హోమీ అదజానియా దర్శకత్వంలో ఈ చిత్రాన్ని రూపొందించారు.

## బాలకృష్ణ కొత్త అవతారం



ప్రస్తుతం మలినేని గోపీచంద్ సినిమా షూటింగ్‌లో బిజీగా ఉన్నారు బాలకృష్ణ. ఈ సినిమా షూటింగ్ ఇప్పటికే 40శాతం పూర్తయింది. దసరాకు సినిమాను విడుదల చేయాలనే సంకల్పంతో మేకర్స్ ముందుకెళ్తున్నారు. ప్రస్తుతం మలినేని గోపీచంద్ సినిమా షూటింగ్‌లో బిజీగా ఉన్నారు బాలకృష్ణ. ఈ సినిమా షూటింగ్ ఇప్పటికే 40శాతం పూర్తయింది. దసరాకు సినిమాను విడుదల చేయాలనే సంకల్పంతో మేకర్స్ ముందుకెళ్తున్నారు. ఇదిలావుంటే.. ఈ సినిమాతో పాటు సమాంతరంగా కొరటాల శివ సినిమాను కూడా బాలకృష్ణ చేయబోతున్న విషయం తెలిసిందే. ఆగస్టులో ఈ సినిమా షూటింగ్ మొదలు కానున్నది. ముందుగా యాక్షన్ సీక్వెన్స్‌తో షూట్‌ని మొదలుపెట్టనున్నారు కొరటాల. ఈ యాక్షన్ సీక్వెన్స్ ఫ్లాష్‌బ్యాక్ ఎపిసోడ్‌లో వస్తుందని సమాచారం. ఈ ఎపిసోడ్‌లో బాలకృష్ణ లుక్‌ని కొత్తగా ప్లాన్ చేశారట కొరటాల. ఇందులో భాగంగా బాలకృష్ణ హెయిర్ స్టైల్‌పై ఆయన ప్రత్యేక శ్రద్ధ పెట్టారు. ఈ బాధ్యతను ప్రముఖ హెయిర్ స్టైలిస్ట్ ఆలిమ్ హకీమ్‌కి అప్పగించారు. ఆయన పాత్రకు తగ్గట్టుగా ఓ కొత్త హెయిర్ స్టైల్‌ని బాలయ్య కోసం డిజైన్ చేస్తున్నారట. హెయిర్ స్టైల్‌తో పాటు, బాలకృష్ణ డ్రెస్సింగ్ స్టైల్ కూడా ఈ ఎపిసోడ్‌లో భిన్నంగా ఉంటుందని వినికిడి. మొత్తంగా అల్ట్రా స్టైలిష్‌గా, పక్కా మాస్ అవతారంలో బాలకృష్ణను కొరటాల చూపించబోతున్నారు. ఈ సినిమాలో కుటుంబ భావోద్వేగాలు సైతం బలంగా ఉంటాయని తెలిసింది. సుధాకర్ చెరుకూరి, సుధాకర్ మిక్కిలినేని కలిసి నిర్మిస్తున్న ఈ చిత్రానికి సంబంధించిన ఇతర నటీనటులు, సాంకేతిక నిపుణుల వివరాలు తెలియాల్సివుంది.

## పెద్ది ఏమైనా దేవుడి పేరా




నా ఫేవరేట్ క్రికెటర్, రెజ్లర్, రన్నర్.. స్టన్నింగ్‌గా రాంచరణ్ పెద్ది ట్రైలర్ రాంచరణ్ టైటిల్ రోల్‌లో నటిస్తోన్న చిత్రం పెద్ది. ఈ మూవీ జూన్ 4న 2026 థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల కానుంది. ఈ నేపథ్యంలో మేకర్స్ ప్రమోషన్స్‌లో బిజీబిజీగా ఉన్నారు. ప్రమోషన్స్‌లో భాగంగా ఎప్పుడెప్పుడు వస్తుందా అని ఎదురుచూస్తున్న ట్రైలర్‌ను మేకర్స్ లాంచ్ చేశారు. గ్లోబర్ స్టార్ యాక్టర్ రాంచరణ్ టైటిల్ రోల్‌లో నటిస్తోన్న చిత్రం పెద్ది. స్పోర్ట్స్ బ్యాక్‌డ్రాప్‌లో యాక్షన్ డ్రామాగా వస్తోన్న ఈ చిత్రానికి ఉప్పెన ఫేం బుచ్చి బాబు సాన దర్శకత్వం వహిస్తున్నాడు. ఈ మూవీ జూన్ 4న 2026 థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల కానుంది. ఈ నేపథ్యంలో మేకర్స్ ప్రమోషన్స్‌లో బిజీబిజీగా ఉన్నారు. ప్రమోషన్స్‌లో భాగంగా ఎప్పుడెప్పుడు వస్తుందా అని ఎదురుచూస్తున్న ట్రైలర్‌ను మేకర్స్ లాంచ్ చేశారు. ఇక్కడ ఏ కుర్రోడిని అడిగినా ఫేవరేట్ ప్లే ఆట మారుతుంది కానీ ఫేవరేట్ ప్లేయర్ (ఆటగాడు) మారడం లేదు.. అంటూ బొమన్ ఇరానీ చెబుతున్న డైలాగ్స్‌తో షురూ అయింది ట్రైలర్. పెద్ది ఈ ఏరియాలో ఏమైనా దేవుడి పేరా.. అంటే నా ఫేవరేట్ క్రికెటర్ పెద్ది సార్.. నా ఫేవరేట్ రెజ్లర్ పెద్ది సార్.. నా ఫేవరేట్ రన్నర్ పెద్ది సార్.. ఈ కుర్రాళ్లకు ఫేవరేట్ గుడిలో దేవుడు కాదు.. గ్రౌండ్‌లో దేవుడు. ఆటే నా పొగరు... ఆ తర్వాత హీరోయిన్ జాన్వీకపూర్ ఎంట్రీ ఇవ్వడం.. ఆకాశంలో నుంచి చుక్కలు రాలిపడతాయంటారు కా కదా.. ఓ చుక్కమైనా విజయనగరంలో ఈ పూట రాలిపడినాదేంటి రా.. అంటూ స్నేహితుడిని అడుగుతూ కొత్త యాసలో సాగుతున్న రాంచరణ్ డైలాగ్స్ థియేటర్లలో అభిమానులు, మూవీ లవర్స్‌కు సరికొత్త అనుభూతిని అందించబోతున్నట్టు హింట్ ఇచ్చేస్తున్నాయి. క్రికెట్, రెజ్లింగ్, రన్నింగ్.. ఇలా మల్టీ స్పోర్ట్స్ ఎలిమెంట్స్‌తో సినిమా ఉండబోతున్నట్టు ట్రైలర్‌తో హింట్ ఇచ్చాడు డైరెక్టర్. నాకు ఆట గెలవడం కాదు.. బతకడం కావాలి.. అంటూ కన్నడ స్టార్ హీరో శివరాజ్ కుమార్ పవర్ ఫుల్ డైలాగ్స్‌తో అదరగొట్టేస్తున్నాడు.

# 'పెద్ది-లాంటి సినిమాలుదశాబ్దానికి ఓసారి వస్తాయి

'అందరికీ ఒక ఐడెంటిటీ కావాలి. అలాంటి ఐడెంటిటీ కోసం చేసే ప్రయాణం. ఈ కథని దర్శకుడు చాలా ఆర్గానిక్‌గా, అలాగే హైలీ కమర్షియల్‌గా చూపించారు. ప్రేక్షకులందరూ చాలా సర్‌ప్రైజ్ అవుతారు. నా కెరీర్‌లో చేసిన మోస్ట్ ఇన్‌స్పైరింగ్ ఫిల్మ్ ఇది. ఇలాంటి సినిమాలు దశాబ్దంలో ఒకసారి మాత్రమే వస్తాయి. 'మగధీర', 'రంగస్థలం', 'ఆర్ఆర్ఆర్' లాంటి సినిమాలు తరచుగా రావు. అవి రావాలంటే సంవత్సరాలు పడుతుంది. 'పెద్దికూడా లాంటి అరుదైన సినిమా అని హీరో రామ్ చరణ్ అన్నారు. దర్శకుడు బుచ్చి బాబు సానా తెరకెక్కించిన రూరల్ యాక్షన్-స్పోర్ట్స్ డ్రామా 'పెద్ది. వృద్ధి సినిమాస్ బ్యానర్‌పై వెంకట సతీష్ కిలారు నిర్మించిన ఈ చిత్రాన్ని మైత్రి మూవీ మేకర్స్, సుకుమార్ రైటింగ్స్ సమర్పిస్తున్నాయి. ఈ సినిమా థియేట్రికల్ ట్రైలర్‌ను ముంబైలో జరిగిన ఈవెంట్ లో లాంచ్ చేశారు. ఈ సందర్భంగా రామ్ చరణ్ మాట్లాడుతూ,'బుచ్చిబాబుకి ఒక విషయంలో ప్రత్యేకంగా థ్యాంక్స్ చెప్పాలి. రెహమాన్ని ఈ ప్రాజెక్ట్‌లోకి తీసుకొచ్చేలా కన్విన్స్ చేశారు (నవ్వుతూ). ఆయన 'పెద్ది'లో భాగం కావడం మాకు చాలా ఆనందాన్ని ఇచ్చింది. జాన్వి తన పాత్రను ఎంతో నిజాయితీగా చేసింది. మా నాన్న, శ్రీదేవి కలిసి సినిమాలు చేశారు. జాన్వి, నేను కలిసి నటించాలని ఫ్యాన్స్ ఎప్పటి నుంచో కోరుకుంటున్నారు. మంచి సినిమాలు



అంత ఈజీగా రావు. 'మగధీర' చేసిన 10 ఏళ్ల తర్వాత 'రంగస్థలం' వచ్చింది. తర్వాత 'ఆర్ఆర్ఆర్' వచ్చింది. లక్కీగా 'పెద్దిత్వరగానే వస్తుంది. ఇది నా లైబ్రరీలో ఎప్పటికీ దాచుకునే సినిమా అని తెలిపారు. 'బుచ్చిబాబు ఈ కథ చెప్పినప్పుడు ఆయన కళ్లలో ఉన్న ప్యాషన్ చూశాను. అప్పుడే ఇది నా ఫస్ట్ తెలుగు సినిమా కావాలని అనిపించిందిఅని ఏఆర్ రెహమాన్ చెప్పారు. నిర్మాత సతీష్ కిలారు మాట్లాడుతూ,'ఇది ఒక అద్భుతమైన సినిమా. జూన్ 4 నుంచి ఇది మీ సినిమా అవుతుంది. 'రంగస్థలం' సమయంలో రామ్ చరణ్ 'మీతో ఒక సినిమా చేస్తాను' అన్నారు. ఆ మాట నిలబెట్టుకుంటూ ఈ అవకాశం ఇచ్చారు అని తెలిపారు. దర్శకుడు బుచ్చిబాబు సానా మాట్లాడుతూ,'నా రెండో సినిమాకే ఇంత పెద్ద అవకాశం ఇచ్చిన రామ్ చరణ్ గారికి జీవితాంతం రుణపడి ఉంటాను. జాన్వి చాలా హార్డ్‌వర్కింగ్. రెహమాన్ తో పని చేయడం నా డ్రీమ్- అని తెలిపారు. 'బుచ్చిబాబు చాలా రౌడీ డైరెక్టర్ (నవ్వుతూ). రెహమాన్ మ్యూజిక్ చేసిన ఈ సినిమాలో అలాగే రామ్ చరణ్ తో కలిసి పని చేయడం నా జీవితంలో గొప్ప గౌరవం. 'పెద్ది' నాకు చాలా స్పెషల్ సినిమా-. హీరోయిన్ జాన్వి కపూర్.

PRINTED ,PUBLISHED ,OWNED BY TEHELKA MEDIA NETWORK ,DIGITAL NEWS .Regd no:2019/28814, EDITOR :K.CHANDRA SHEKHAR, EXECUTIVE EDITOR :K.SRINIVAS RAO, G6 MES Colony, Alwal , Secunderabad -500010.e-mail:Tehelkamedianetworks@gmail.com